WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, మార్చి 4, 2024 | సంపుటి - 20 | సంచిక 173 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రైతుబీమా అక్రమాలపై గుట్టుగా విచారణ?

- ఇప్పటికే చిన్నజట్రం ఏఈఓపై బదిలీ వేటు
- మరో ఇద్దరు ఏఈఓలకు హెచ్చరికలు జారీ
- తవ్వేకొద్ది మరిన్ని అక్రమాలు వెలుగులోకి...
- మిడ్జిల్ మండలంలో రూ.5లక్షలు రికవరి,చర్యలు నిల్



నారాయణపేట జిల్లాలో జరిగిన రైతుబీమా అక్రమాలు తవ్వేకొద్ది ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.తప్పుడు పత్రాలతో రైతుబీమా సొమ్మును పక్కదారి పట్టించారనే ఫిర్యాదుతో గతంలో ఇక్కడ పనిచేసినా నారాయణపేట మండల పరిధిలోని చిన్నజట్రం క్లస్టర్ ఏఈఓపై జిల్లా వ్యవసాయాధికారులు ఇప్పటికే చర్యలకు ఉపక్రమించారు. సదరు ఏఈఓపై గుట్టుగా విచారణ జరిపి అందుకు బాద్యురాలైన ఏఈఓను మక్తల్ నియోజకవర్గానికి బదిలీ చేస్తూ వేటు వేసింది.

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి3(నినాదం న్యూస్):**

చిన్నజట్రం క్లస్టర్‌లో 2018 నుంచి ఇప్పటి వరకు రైతుబీమా పరిహారం ద్వారా లబ్దిపొందిన లబ్దిదారుల జాబితాపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా అదే మండల పరిధిలోని నారాయణపేట క్లస్టర్‌లో సహితం రైతుబీమా అక్రమాలు జరిగినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్లస్టర్ పరిధిలోని ఓ తాజామాజీ సర్పంచ్ ఉన్నతాధికారులకు రైతుబీమా అక్రమాలపై ఫిర్యాదు చేసినా జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలోని ఓ అధికారి ద్వారా రాజీ కుదిర్చినట్లు తెలుస్తోంది.ఇలా వచ్చిన రైతుబీమా ఫిర్యాదులపై గుట్టుగా విచారణ జరుపుతూ అక్రమాలకు పాల్పడిన ఏఈఓలపై చర్యలు తీసుకోవడంలో జిల్లా ఉన్నతాధికారులు విఫలం అవుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

### గుట్టుగా విచారణ..బదిలీతో సరి..

నారాయణపేట మండల పరిధిలోని చిన్నజట్రం క్లస్టర్‌లో తప్పుడు పత్రాలతో రైతుబీమా పరిహారం పొందుతూ రైతుబీమా సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారని గతంలో ఇక్కడ పనిచేసినా ఏఈఓపై జిల్లా వ్యవసాయాధికారులకు కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. తరువాయి 2లో..

## పాక్ ప్రధానిగా రెండోసారి షెహబాజ్ షరీఫ్ ఎన్నిక



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ కొత్త ప్రధాన మంత్రిగా పాకిస్తాన్ ముస్లిం లీగ్–నవాజ్ (పీఎంఎల్–ఎన్) నేత షెహబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. సంకీర్ణ ప్రభుత్వం తరపున షెహబాజ్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. పాక్ ప్రధానమంత్రిగా ఆయన ఎన్నిక కావటం ఇది రెండోసారి.

02

## ఒక్కటైన ఆ ఇద్దరు నేతలు - చంద్రబాబు ప్లాన్ ఏంటి..!!

ఏపీలో ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. నేతల జంపింగ్స్ కొత్త సమీకరణాలకు కారణమవుతోంది. కృష్ణా జిల్లాలో కొత్త రాజకీయం మొదలైంది. మైలవరంలో వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ టీడీపీలో చేరారు. ఆయనకే అక్కడ సీటు ఖాయమని ప్రచారం సాగుతోంది.

# హామీలు 90 రోజుల్లోనే అమలు చేశాం

### మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రూ.500కి ఎల్పిజి సిలిండర్ పథకాలను అమలు..
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200 రూపాయల లోపు బిల్లులు వచ్చిన అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లుల మాఫీ, 500 రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు.



**నల్గొండ బ్యూరో, మార్చి3(నినాదం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడారు.వి. కోట మ్మ, షబానా, జహంగీర్ తదితర లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ గతంలో ఎంత తరువాయి 2లో..

## తెలంగాణ గడ్డపై స్వతంత్ర జర్నలిస్టు సంఘం

రాష్ట్ర కన్వీనర్ గా రమణ - 'జస్ట్' గా నామకరణం



**హైదరాబాద్ మార్చి 03 (నినాదం న్యూస్):**

తెలంగాణలో ప్రజాస్వామ్యం పునాదిగా స్వతంత్ర మరో జర్నలిస్ట్ సంఘం పురుడు పోసుకుంది.. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీఓ భవన్ లో హైదరాబాద్ తో పాటు పది ఉమ్మడి జిల్లాల జర్నలిస్ట్ ముఖ్యనేతలు సమావేశమయ్యారు.10 టీవీ జర్నలిస్ట్ కొండల్ గౌడ్ సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టు యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ(జస్ట్) ఏర్పడింది. తరువాయి 2లో..

## జిఎస్టీతో కుదేలవుతున్న జనం

- భారం తగ్గించడంలో కేంద్రం విఫలం
- ప్రాంతీయ పార్టీలకు పొగపెడుతున్న మోడీ

02

## బిఆర్ఎస్‌కు, బిజెపిలకు చెక్

పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా ప్రచారం

04



హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలే అవుతోంది. విపక్ష పార్టీల సవాళ్లను స్వీకరిస్తూనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాల్లో సిఎం రేవంత్ రెడ్డి బృందం నిరంతరంగా కృషి చేస్తోంది. ఆడంబరాలకు పోకుండా, అనవసర ఖర్చులు చేయకుండా ఉన్నంతలో సమస్యలను పరిష్కరించడం ఎలా అన్నదిశగా పయనిస్తోంది. చేపడుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుండడంతో ఇకనేరుగా ప్రజల్లోకి వెళ్లాలని పిపిసి అధ్యక్షుడు రేవంత్ యోచిస్తున్నారు. ఈ క్రమంలో గడపగడపకూ బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను చేరవేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నేరుగా ప్రజల్లోకి వెళ్లడం ఉత్తమమని భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

## 400 లోక్‌సభ స్థానాల్లో గెలుపు మాదే..

బీజేపీ ఎంపీ ఆసక్తికర వ్యాఖ్యలు



**లక్నో, నినాదం న్యూస్ :** ప్రముఖ నటుడు, బీజేపీ ఎంపీ రవికిషన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 స్థానాల్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తాను రెండోసారి ఎంపీగా పోటీ చేస్తున్న లోక్‌సభ స్థానం గోరఖ్‌పూర్ చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ దూకుడు పెంచుతోంది. రికార్డ్ స్థాయిలో 195 మందితో తొలి విడత అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. వారిలో ప్రముఖ నటుడు, బీజేపీ ఎంపీ రవికిషన్ ఒకరు. 2019 నుంచి ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పూర్ ఎంపీగా రవికిషన్ కొనసాగుతున్నారు. తరువాయి 2లో..

# ఓటమితో కుంగిపోం..

### పొంగిపోయేది ఏమీ లేదు

- ఓడిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత తగ్గలేదు
- నేను మాత్రం గెలవాలని అనుకున్నారు..
- అసెంబ్లీ ఎన్నికలపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు
- పార్లమెంట్ ఎన్నికలపై కరీంనగర్, పెద్దపల్లి నేతలతో మీటింగ్

02



**హైదరాబాద్ మార్చి 03(నినాదం న్యూస్):**

తెలంగాణ భవన్‌లో పార్లమెంట్ ఎన్నికలపై కరీంనగర్, పెద్దపల్లి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ... ఉద్యమకాలం నుంచి తమకు సెంటిమెంట్‌గా వస్తున్న కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖచ్చితంగా కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని.. రైతులు రోడ్లు ఎక్కుతారని చెప్పారు. బీఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందన్న చర్చ ప్రజల్లో ప్రారంభమైందని అన్నారు. శాసనసభ ఎన్నికల ఫలితాలను నేతలు పట్టించుకోవద్దని చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా

బీఆర్ఎస్‌కు గెలుపు, ఓటములు కొత్త కాదని.. ఈ ఓటమితో కుంగిపోయేది, పొంగి పోయేది ఏమీ లేదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఓడిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత తగ్గలేదన్నారు. ప్రజలంతా ఎమ్మెల్యే ఓడిపోవాలని, కేసీఆర్ మాత్రం గెలవాలని అనుకున్నారని.. అందుకే మనకు మొదటికే మోసం వచ్చిందని చెప్పారు.

## నకిలీ మందుల తయారీ రాకెట్ గుట్టురట్టు

### తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**హైదరాబాద్:** తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం నాడు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, నల్గొండ రెండు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ మందులపై కొరడా జులిపించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తున్న షాపులపై అధికారులు దృష్టి సారించారు. తరువాయి 2లో..




## ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత

**హైదరాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థులపై ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న పలువురి పేర్లను ఖరారు చేసినట్టుగా సమాచారం. కరీంనగర్ నుంచి బోయినపల్లి సంతోష్ కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసీఆర్ ఖరారు చేశారు. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ తరువాయి 2లో..

మల్కాజ్‌గిరి, చేవెళ్లపై టికెట్లపై ఎడతెగని ఉత్కంఠ!

ఇక ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయాలనే యోచనలో ఉన్న గులాబీ బాస్..

## రష్యా ఊహకు అందనంతగా ప్రతిఘటన !

ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకోవడంలో విఫలం

04

మాస్కో : రెండేళ్లయినా రష్యా అడపాదడపా తన దాడులను ఇంకా కొనసాగిస్ఊతనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికి ప్రజలను స్వేచ్ఛగా బతికించడంలో రష్యా ముందుకు రావడం లేదు. అందుకే ఉక్రెయిన్ కూడా గట్టిగానే జవాబిస్తూ వస్తోంది.

# రైతుబీమా అక్రమాలపై గుట్టుగా విచారణ ?

**మొదటిపేజీ తరువాయి**

ఫిర్యాదు రావడంతో జిల్లా వ్యవసాయాధికారి ఇట్టి అక్రమాలపై నిగ్గు తేల్చాలని మక్తల్ ఏడీఏను విచారణ అధికారిగా నియమించింది. కాగా సదరు విచారణ అధికారికి పూర్తిస్థాయిలో విచారణకు సహకరించకపోవడంతో చాలారోజుల తరువాత విచారణ ప్రక్రియను సదరు అధికారి ముగించినట్లు తెలుస్తోంది.దీంతో విచారణ అనంతరం అక్కడ పనిచేసినా ఏఈఓను మక్తల్ నియోజకవర్గానికి బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు పైనే కాకుండా ఈ క్లస్టర్ పరిధిలో లబ్దిపొందిన రైతుబీమా లబ్దిదారుల పూర్తి జాబితాపై విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.అంతేకాకుండా రైతుబీమా పరిహారంపై పైరవీలకు పాల్పడిన మద్దురు,దామరగిద్ద మండలాల పరిధిలలో పనిచేస్తున్న ఆ ఇద్దరు ఏఈఓలపై మెజిస్ట్రేట్ విచారణ జరిపించి అక్రమాలను బయటికి తీయాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

**పాలమూరులోనూ వెలుగులోకి...**

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రం క్లస్టర్‌లో రైతుబీమా పరిహారం పక్కదారి పట్టిందని గతంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది.దీంతో అప్పటి కలెక్టర్ విచారణ అధికారిగా అప్పటి అడిషనల్ కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్‌ను నియమించింది.దీంతో అక్రమాలకు పాల్పడిరది నిజమేనని విచారణలో తేలింది. దీంతో తప్పుడు పత్రాల ద్వారా లబ్దిపొందిన లబ్దిదారుడి నుంచి రూ.5లక్షలను అధికారులు రికవరి చేశారు. కాగా అక్రమాలకు సహకరించిన ఏఈఓను మాత్రం మరోచోటుకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మండల వ్యవసాయాధికారిపై చర్యలకు ఉపక్రమించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**ఏడీఏతో విచారణ చేయించాం**

*- జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్*

రైతు బీమా సొమ్ము పరిహారం పంపిణీపై చిన్నజట్రం ఏఈఓ మునీరాబేగంపై ఫిర్యాదు అందింది.దీంతో మక్తల్ ఏడీఏతో విచారణ చేయించాం. అందుకు సంబంధించిన చర్యలు తీసుకున్నాం. ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆమెను మక్తల్‌కు బదిలీ చేశాం.

# తెలంగాణ గడ్డపై స్వతంత్ర జర్ణలిస్టు సంఘం

**మొదటిపేజీ తరువాయి**

సంఘం కన్వీనర్ గా ఎంవీ రమణ,కో కన్వీనర్లుగా పీవీ శ్రీనివాస్, జమాల్పూర్ గణేష్,బిజిగిరి శ్రీనివాస్, శశికాంత్ , మల్లీశ్వరి, నాంపల్లి మురళి, సలహాదారుగా కొండల్ రావు ఎన్నికయ్యారు. గుంటిపల్లి వెంకట్ స్టేట్ కోకన్వీనర్ తో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా వ్యవహరిస్తారు.. స్టేట్ అడ్హాక్ కమిటీ సభ్యులుగా కొండల్ గౌడ్(హైదరాబాద్), గోపాలకృష్ణ(కరీంనగర్),డి నర్సింహచారి(నిజామాబాద్), లక్ష్మీనారాయణ(రంగారెడ్డి), బస్వరాజు(మహబూబ్నగర్), యోగనంద్ రెడ్డి(మెదక్), క్రాంతి(నల్గొండ), రాజేష్(ఆదిలాబాద్) ఎన్నికయ్యారు.. అడ్ హాక్ కమిటీ సభ్యులు సంబంధిత జిల్లాల ఇంఛార్జీలుగా వ్యవహరిస్తారు.. జర్నలిస్ట్ ల సంక్షేమం, సమస్యల సాధన కోసం పనిచేస్తూనే ప్రజల గొంతుకగా నిలుస్తామని కన్వీనర్ రమణ లక్ష్య ప్రకటన చేశారు. ఏ రాజకీయ పార్టీ పట్ల అనుకూలంగానో ,వ్యతిరేకంగా గానో వ్యవహరించమని, ఫక్తు జర్నలిస్టుల ప్రయోజనాలే పరమావిధిగా పనుచేస్తామని రాష్ట్ర సమావేశం తీర్మానించింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్ణలిస్టులు కట్ట నరేంద్రాచారి పూసాల మోహన్,హైదరాబాద్ కు చెందిన సంజీవరెడ్డి,అల్లా భక్షి ఆయా జిల్లాలకు చెందిన పలువురు జర్ణలిస్టులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఓటమితో కుంగిపోం..

**మొదటిపేజీ తరువాయి**



పని చేయాలని సూచించారు. సభ తర్వాత బస్సు యాత్ర చేద్దామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని చెప్పారు. వచ్చే వారం కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఆ తర్వాత బస్సు యాత్రలు చేద్దామని వివరించారు. మండల స్థాయిలో నేతలు పార్టీ సమావేశాలు పెట్టుకోవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్‌ను గతంలో ప్రకటిస్తే ప్రజల రక్తం పీల్చుతున్నామని కాంగ్రెస్ నేతలు పెద్ద రాద్ధాంతం చేశారని మండిపడ్డారు. అదే ఎల్ఆర్ఎస్‌ను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ప్రకటించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో నేతల మధ్య గొడవలు ఉన్నాయని.. వాళ్ల కుంపటి వాళ్లు సర్దుకోవడానికి టైం సరిపోతుందని చెప్పారు. ప్రజలకు కొద్ది రోజుల్లోనే మనం కచ్చితంగా యాదికొస్తామని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత

**మొదటిపేజీ తరువాయి**

పార్టీ నేతలతో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఇక ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయాలనే యోచనలో ఉన్న గులాబీ పార్టీ బాస్.. సికింద్రాబాద్ నుంచి తలసాని సాయి కిరణ్ యాదవ్, వరంగల్ నుంచి కడియం కావ్య, నల్గొండ నుంచి గుత్తా అమిత్ రెడ్డి, జహీరాబాద్ నుంచి పోచారం భాస్కర్ రెడ్డి పేర్లను దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇక మల్కాజిగిరి లేదా చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని వీరేశంను బరిలోకి దింపాలని గులాబీ పార్టీ యోచిస్తోంది. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేయనున్నారనే సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. మరో నియోజకవర్గం చేవెళ్ల విషయంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి పోటీకి నిరాకరిస్తున్నారు. ఇప్పటికే అధిష్ఠానం ఆయన పేరుని ఖరారు చేసినప్పటికీ ఆయన సుముఖంగా లేరు. అయితే మరోసారి పోటీ చేయాలని బీఆర్ఎస్ పెద్దలు రంజిత్ రెడ్డిని బుజ్జగిస్తున్నట్టుగా తెలుస్తోంది. అయినప్పటికీ ఆయన ఆయన నిర్ణయం మార్చుకోలేదని, పోటీ చేయనని తేల్చిచెప్పినట్టుగా తెలుస్తోంది. దీంతో చేవెళ్ల టికెట్‌పై బీఆర్ఎస్ పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. కాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేడు (ఆదివారం) పలువురు ఎమ్మెల్యేలతో తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల టికెట్‌పై చర్చ జరిగిందని తెలుస్తోంది. ఇక్కడి నుంచి ప్రత్యమ్నాయంగా కాసాని వీరేశం పేరుని పరిశీలించినట్టు సమాచారం.

# హామీలు 90 రోజుల్లోనే అమలు చేశాం

**మొదటిపేజీ తరువాయి**



విద్యుత్ బిల్లు వచ్చేదని? ఈసారి ఎంత వచ్చిందని ? అడుగగా ,గతంలో 738/- 1000 /-268 -ఇలా బిల్లులు వచ్చేవని, ఇప్పుడు జీరో బిల్లు వచ్చిందని తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద నల్గొండ జిల్లాలో లక్ష 82 వేల మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. 200 రూపాయల లోపు విద్యుత్ బిల్లులు వచ్చే అర్హులైన,గృహ జ్యోతికి దరఖాస్తు చేసుకున్న వారందరూ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది అన్నారు. 10 రోజుల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని, ముఖ్యంగా సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇస్తామని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని చూపించి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని ,500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని వెల్లడించారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని మంత్రి అన్నారు. అనంతరం నల్గొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఆర్డీవో రవి ,ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్ , డి ఈ వెంకటేశ్వర్లు, ఏ డి సత్యనారాయణ,ఏ ఈ రమ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఒక్కటైన ఆ ఇద్దరు నేతలు

**మొదటిపేజీ తరువాయి**





దీంతో, రెండు వర్గాలుగా పని చేసిన ఉమా - బొమ్మసాని ఒక్కటయ్యారు. వసంతకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. దీంతో, సీటు విషయంలో చంద్రబాబు నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. మైలవరం టీడీపీలో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసకుంటున్నాయి. ఇక్కడ 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి వసంత కృష్ణ ప్రసాద్ గెలుపొందారు. తాజాగా ఆయన టీడీపీలో చేరారు. చంద్రబాబు నుంచి వసంతకు మైలవరం సీటు పైన హామీ దక్కినట్లు తెలుస్తోంది. ఆ తరువాతనే ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. దీంతో, వైసీపీ అక్కడ కొత్త సమీకరణాలకు తెర లేపింది. కొత్త ఇంఛార్జ్ గా తిరుపతిరావును ప్రకటించింది. టీడీపీ నుంచి మాజీ మంత్రి దేవినేని ఉమా, బొమ్మసాని సుబ్బారావు ఇప్పటి వరకు పోటీ పడ్డారు. హోరా హోరీగా రాజకీయం చేసారు. ఇప్పుడు వసంత టీడీపీలోకి రావటంలో ఒక్కసారిగా లెక్కలు మారిపోయాయి. ఉమా - బొమ్మసాని ఒక్కటయ్యారు. ఒకే వేదిక మీదకు వచ్చారు. ఈ ఇద్దరు నేతలు కలవటం నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తి కరంగా మారింది. వసంతక్ చెక్ పెట్టేందుకే ఈ ఇద్దరు ఒక్కటయ్యారనే చర్చ మొదలైంది. పార్టీ కోసం కలిసి పని చేస్తామని ఇద్దరు నేతలు పార్టీ కేడర్ కు స్పష్టం చేసారు. రేపు ఎన్నికల శంఖారావం, యువగళంలో ఇద్దరు పాల్గొననున్నారు. టీడీపీలో చేరిన వసంత తాను ఎవరికీ వ్యతిరేకం కాదని..అందరినీ కలుపుకొని వెళ్తానని స్పష్టం చేసారు. వసంత, ఆయన తండ్రి పైన దేవినేని ఉమా చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తొలి జాబితాలో పేరు లేకపోవటంతో దేవినేని ఉమా చంద్రబాబును కలిసారు. ఆ సమయంలో ఉమాకు పెనమలూరు నుంచి పోటీ చేయటం పైన సూచన చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే తాను ఒక నిర్ణయం తీసుకుంటానని..అధికారంలోకి వస్తే ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు నిర్ణయం ఏంటి : ఇప్పుడు వసంత టీడీపీలోకి రావటంతో దేవినేని ఉమా - బొమ్మసాని అలర్ట్ అయ్యారు. ఉమా ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా రెండు సార్లు 2009,2014లో విజయం సాధించారు. 2019లో 12,747 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ సారి ఎన్నికల్లో పోటీకి సిద్దం అవుతున్నారు. పెనమలూరు నుంచి ఉమా పోటీకి సిద్దంగా లేరని ఆయన అనుచరవర్గం చెబుతోంది. పెనమలూరు లో బరిలోకి దిగితే అక్కడ ఇంఛార్జ్ గా ఉన్న బోడే ప్రసాద్ సహకరించే పరిస్థితి లేదనేది వారి వాదన. ఇప్పుడు ఉమా - బొమ్మసానితో కలుపుకొని వెళ్లటం సీటు ఖరారైతే వసంతకు సవాల్ గా మారనుంది. దీంతో, మైలవరం నియోజకవర్గంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. చివరకు ఎన్నికల ఫలితం పై ఈ రాజకీయాలు ఎలాంటి ప్రభావం చూపిస్తాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.



## హనుమాజీపేట గౌడసంఘం కార్యవర్గం ఎన్నిక

**వేములవాడ రూరల్, నినాదం న్యూస్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తీగల&మిద్దె శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా విక్కుర్తి శంకరయ్య గౌడ్, కార్యదర్శిగా తీగల మల్లేశం గౌడ్, కోశాధికారిగా దుర్గం రాజేశం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## భద్రాద్రి ఎఇవోపై విచారణకు ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం :** అవినీతి ఆరోపణలపై భద్రాద్రి రామాలయ ఏఈవో శ్రావణ్ కుమార్‌పై విచారణ చేపట్టారు. భద్రాచలం సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వసతి గదుల నిర్మాణం అనుమతుల కోసం తమ వద్ద నుండి దేవస్థానానికి చెందిన ఏఈవో రూ.17లక్షలు తీసుకున్నారంటూ ఇటీవల ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ట్రస్ట్ సభ్యులు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషర్‌కు, దేవస్థానం ఈవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నివేదికలు పంపాలంటూ దేవస్థానం అధికారులను.. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.

# 400 లోక్‌సభ స్థానాల్లో గెలుపు మాదే'..

**మొదటిపేజీ తరువాయి**

అయితే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసేందుకు బీజేపీ అధిష్టానం ఆయనకు మరోసారి అవకాశం ఇచ్చింది. ఈ సందర్భంగా 'కాశీ తర్వాత అత్యంత హాటెస్ట్ సీటు గోరఖ్‌పూర్. ఇక్కడి నుంచే పోటీ చేసేందుకు బీజేపీ పెద్దలు నాకు రెండోసారి అవకాశం కల్పించారు. పార్టీకి, ప్రధాని నరేంద్ర మోదీకి నా కృతజ్ఞతలు. నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకుంటా. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలుస్తుంది. గోరఖ్‌పూర్ సీటు చరిత్ర సృష్టిస్తుంది' అని బీజేపీ ఎంపీ రవి కిషన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గోరఖ్‌పూర్ కంచుకోట. గోరఖ్‌పూర్ లోక్ సభ స్థానం నుంచి యోగి ఆదిత్యనాథ్ వరుసగా ఐదు పర్యాయాలు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 1998లో ప్రారంభమై 2017లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే వరకు కొనసాగింది. ఇక్కడి నుంచి నటుడు రవి కిషన్ రెండో సారి బరిలోకి దిగనున్నారు. కాగా తొలిసారి ఇదే స్థానం నుంచి ఎంపీగా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బరిలోకి దిగిన రవికిషన్ సమాజ్‌వాద్ పార్టీ అభ్యర్థి రాంభూల్ నిషాద్‌పై 3 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

# పాక్ ప్రధానిగా రెండోసారి షెహబాజ్ షరీఫ్ ఎన్నిక



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ కొత్త ప్రధాన మంత్రిగా పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) నేత షెహబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. సంకీర్ణ ప్రభుత్వం తరఫున షెహబాజ్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. పాక్ ప్రధాన మంత్రిగా ఆయన ఎన్నిక కావటం ఇది రెండోసారి. షెహబాజ్ షరీఫ్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్తాన్ ప్రధాన మంత్రిగా ఎన్నికైనట్లు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ అయాజ్ సాదిక్ ప్రకటించారు. 2022లో ఇమ్రాన్ ప్రభుత్వం పతనమైన తర్వాత షెహబాజ్ షరీఫ్.. మొదటి సారి ప్రధాని అయ్యారు. షెహబాజ్‌షరీఫ్ నేషనల్ అసెంబ్లీలో 201 ఓట్లు సాధించారు. మ్యాజిక్ ఫిగర్ 169 ఓట్లు. జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ మద్దతు గల ఒమర్ అయూబ్ 92 ఓట్లకే పరిమితమయ్యారు. ఇక.. ఇటీవల జరిగిన పాక్ సార్వత్రిక ఎన్నికల్లో 265 స్థానాలకుగాను పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పీటీఐ) మద్దతున్న స్వతంత్ర అభ్యర్థులు 93, పీఎంఎల్ఎన్ 75, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) 53, ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ పాకిస్తాన్ (ఎంక్యూఎం)కి 17 సీట్లు వచ్చాయి. దీంతో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్-ఎన్, బిలావల్ భుట్టోకు చెందిన పీపీపీలు కూటమిగా ఏర్పాడ్డాయి. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు అంగీకరించి.. ప్రధాని అభ్యర్థిగా షెహబాజ్ షరీఫ్‌ను ప్రకటించింది. తాజాగా ఆదివారం జాతీయ అసెంబ్లీలో జరిగిన ఎన్నికల్లో షెహబాజ్ షరీఫ్ ప్రధానమంత్రిగా గెలుపొందారు.

# నకిలీ మందుల తయారీ రాకెట్ గుట్టురట్టు

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్‌లోని శాలిబండలో నకిలీ లేబుల్స్‌తో ఆయిల్ నిల్వలను తయారు చేస్తున్న ఓ ఇంట్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం జబ్బులు మాయమవుతాయంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అయో ఆర్గానిక్ ఆల్మండ్ ఆయిల్, ఆయో ఆర్గానిక్ వాల్‌నట్ ఆయిల్, అయో ఆర్గానిక్ కలోంజి ఆయిల్స్ పేరిట నకిలీ లేబుల్స్ సృష్టించి మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. పక్కా సమాచారంతో నకిలీ ఆయిల్స్ తయారు చేసే కేంద్రాలపై రైడ్స్ చేశామని చెప్పారు. నిర్వాహకుల దగ్గరి నుంచి పెద్దమొత్తంలో ఆయిల్ నిల్వలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ రూ. 21 వేలు ఉంటుందన్నారు. అలాగే నల్గొండలో ఇర్కిగూడెం గ్రామం దామెరచర్ల మండలంలో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్ఎంపీ దాసరి మల్లయ్య మెడికల్ షాపు నిర్వహిస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. షాపులో 41రకాల నకిలీ టాబెట్లను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 45వేలు ఉంటుందని అధికారులు వివరించారు. పట్టుబడ్డ యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, అనాల్జెసిక్స్, దగ్గు సిరప్‌లు, యాంటీ అల్సర్, యాంటీ డయాబెటిక్స్, యాంటీహైపెర్టెన్సివ్స్ మందులు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ అధికారులు పేర్కొన్నారు.

## పవన్ డైలాగులకే పనికి వస్తాడు: అంబటి

ఒంగోలు : పవన్ కల్యాణ్ రాజకీయాలకు పనికిరాదని.. సినిమా డైలాగులు చెప్పడానికే పనికొస్తాడంటూ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. నాలుగో సిద్ధం సభతో టీడీపీ మూత పడటం ఖాయం అని, టీడీపీ నుంచి పోటీచేసే నాయకులే ఆలోచనలో పడతారన్నారు. ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శనివారం మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబుకు కాపులు మద్దతు ఇవ్వరని తేల్చి చెప్పారు. 'తాడేపల్లి గూడెం సభతో టీడీపీ బలం ఏంటో తెలిసింది. అందుకే కాపులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. మా టాªగ్గంªట్ 175కి 175' అని మంత్రి పేర్కొన్నారు. జగన్ మరోమారు సిఎం కావడం ఖాయమని అన్నారు. చంద్రబాబును నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు.

# జిఎస్టీతో కుదేలవుతున్న జనం

**న్యూఢిల్లీ :**

ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఫలితాలు బిజెపికి అనుకూలంగా ఉన్న వేళ రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఢోకా లేదన్న ధీమాలో బిజెపి ఉంది. అందుకే సామాన్యుల బాధలు పట్టడం లేదు. సమస్యలు చర్చించడం లేదు. ప్రధానంగా పెట్రోల్ ధరలు పెరగడం... జివిస్టీ స్లాబులు పెరగడం లాంటివి భారంగా మారిన చర్చించడం లేదు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీసి రాజకీయంగా లబ్దిపొందాలన్న దురాలోచనలో కేంద్రం ఉన్నట్లు కనపడుతోందని విపక్ష కాంగ్రెస్ విమర్శిస్తోంది. బయటకు కనిపించకున్నా ఆర్థికంగా అనేక రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తము అనుకున్న రీతిలో రాష్ట్రాలను ఊబిలోకి దించి విద్యుత్, ఆర్థిక సంస్కరణలను అమలు చేయాలన్న ప్రణాళిక వేస్తున్నారు. మోడీ దృష్టిలో ఎంత మేరకు ఆదాయం రాబట్టామనే లెక్కలు వేసుకుంటున్నారు. జిఎస్టీ ఆదాయాన్ని విజయంగా చూస్తున్నారు. దీంతో ప్రజలు పడుతున్న బాధలు కనిపించడం లేదు. అయితే దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వాల కాలం నుంచే మొదలయ్యింది. యూపిఏ హయాంలో జిఎస్టీ తీసుకుని రావాలన్న నిర్ణయాన్ని ఆనాడు ప్రస్తుత బిజెపి పాలకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న మోడీ కూడా గుజరాత్ సిఎం హోదాలో తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, ప్రజలపై భారం పడుతుందని వాదించారు. కానీ తాను ప్రధాని అయ్యాక దీనిని బలవంతంగా ప్రజలపై రుద్దారు. ఇప్పుడు జిఎస్టీతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనుభవంలోకి వచ్చింది. ఒకేరకమైన పన్ను విధానంతో రకరకాల పన్నులు పోయి ఒకటే విధానం ఉంటుందని,సులభంగా కూడా ఉంటుందని ఆనాడు మోడీ వాదించారు. మోడీ వచ్చాక జిఎస్టీని పట్టుబట్టి అమలు చేయడంతో కేంద్రం పక్కా వ్యాపార ధోరణితో ప్రజల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తోంది. వివిధ దేశాలలో ఒకే రకమయిన పన్ను విధానం ఉండడం ప్రపంచీకరణకు అనుకూల వాతావరణాన్ని కలిగిస్తుందన్న భావనతో, పన్ను సంస్కరణలు మొదలయ్యాయి. కానీ అమెరికా వంటి దేశంలో కూడా జిఎస్టికి చుక్కెదు రయింది. అక్కడ వారికి ఒకే విధానం కంటె, రాష్ట్రాల ప్రతిపత్తే ముఖ్యం అన్న విధాంలో ఉన్నారు. దీర్ఘకాలం జిఎస్టిపై జరిగిన చర్చలలో రాష్ట్రాల హక్కులకు హాని కలుగకుండా సంస్కరణను ఎట్లా సాధ్యం చేయాలన్న అంశంపై వాదోపవాదాలు జరిగాయి. కొత్త విధానంలోకి మారిన వెంటనే కలిగే నష్టానికి పరిహారం చెల్లిస్తామని కేంద్రం వాగ్దానం చేసింది. జిఎస్టి విధానం అమలు మొదలైన తరువాత, కరోనా ఇబ్బందుల కాలంలోనూ పన్ను వాటా ఆదాయం గణనీయంగా తగ్గిపోయిన సందర్భంలో పరిహారం ఇవ్వడానికి కేంద్రం ఎన్నో మెలికలు పెట్టింది. చివరకు కొంత ఇచ్చింది కానీ, ఇవ్వవలసినంత మాత్రం ఇవ్వలేదు. రాష్ట్రాలను ఇబ్బంది పెట్టడానికి ఆర్థిక కేటాయింపులను వాడడంలో ప్రస్తుత కేంద్రప్రభుత్వం రాజకీయ వ్యూహం చూపుతున్నది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రతిపక్ష రాష్ట్రాల విషయంలో నిధుల కేటాయింపులు, అనుమతుల విషయంలో పక్షపాతం చూపడం, దానికి ప్రతిస్పందనగానే ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించడం జరిగింది. బిజెపి ప్రభుత్వం, తీవ్రజాతీయత సహాయంతో ప్రాంతీయ శక్తులను బలహీన పరచడానికి, రాష్ట్రాలను పరాధీనం చేయడానికి ప్రయత్నిస్తున్నదని వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే పరీక్ష, చివరకు ఒకే ఎన్నికల దాకా పరిస్థితి వెదుతున్నది. జిఎస్టి పరిహారం సందర్భంలో, తాము కోరుతున్న సంస్కరణలను అమలు చేయడాన్ని ఒక షరతుగా పెట్టడం చూశాం. మొత్తం ఆదాయం కేంద్రం నుంచి మాత్రమే రావలసి వస్తే, ఇక రాష్ట్రాలకు సొంత విధానాలు అంటూ ఏమీ మిగలవు. తాజాగా అలాంటి పరిస్థితులు కల్పిస్తున్నారు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం ద్వారా అక్కడ పాగా వేయాల న్నది మోడీ నేతృత్వంలోని బిజెపి ప్లాన్‌గా ఉంది. ప్రజల్లో ప్రాంతీయ పార్టీలను చులకన చేసి లేదా మరో రకంగా అధికారం కబ్జా చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్, లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు. జిఎస్టీ సవరణలు కోరినా పట్టించుకోవడం లేదు. అలాగే ఇటీవల చేనేతపైనా భారీగా జిఎస్టీ పెంచాలని చూశారు. అయితే రాష్ట్రాలు వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారు. జిఎస్టీ వల్ల కలుగుతున్న ఇబ్బందులను తర్కించి, చర్చించాలని ఆయా పార్టీలు కోరినా లాభం లేకుండా పోతోంది.

# అక్రమ కలప వ్యాపారం అరికట్టాలి...

**పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో వినతి పత్రం...**



**డోర్నకల్ మార్చ్ 03(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారికి బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న ఆధ్వర్యంలో అక్రమ కలప వ్యాపారాన్ని అరికట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బొగ్గు కాల్చుటకు, ఇటుక బట్టీలకు జిల్లాలోని వివిధ మండలాలలో చెట్లను నరికి వేయడాన్ని నిర్మూలన చేయటానికి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ, దంతాలపల్లి, నరసింహుల పేట,మరిపెడ, చిన్న గూడూరు,నెల్లికుదురు, తొర్రూరు మండలాలలో ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరుకుతూ,ప్రధానంగా నల్ల తుమ్మ,సర్కార్ తుమ్మతో పాటు అన్ని రకాల చెట్లను నరికివేసి బొగ్గు కాల్చుట కోసం వ్యాపారం చేస్తున్న పరిస్థితి కోకో లలుగా, ఇష్టానుసారంగా అటవీ శాఖ అధికారుల కను సన్నల్లో వేల టన్నుల కలపను రవాణా చేస్తున్నారని, దీని ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని,ఈ అక్రమ కలప వ్యాపారానికి ఆ ప్రాంతంలో ఉన్న అటవీ శాఖ బీట్ అధికారులు,సెక్షన్ అధికారులు సహకరిస్తున్నారని,వారి కనీసన్నులలోనే ఈ వ్యాపారం ఇదేచ్ఛగా కొనసాగుతుందని,ఇదేమిటని ప్రశ్నిస్తే వారికి చెట్లు నరికి బొగ్గు వ్యాపారం చేసుకోవటానికి అనుమతి ఉన్నదని చెబుతున్నారని,దీనిపై విచారణ జరిపి తగు చర్య తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అన్నారు.వరుస కథనాలతో నినాదం దినపత్రికలో ప్రత్యేక కథనం సాక్షాదారాలతో వెలువేరుస్తాయి.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిర్ర యాకన్న,నక్క యాకన్న,ఎస్. కే. బాబు,లింగంపల్లి లింగయ్య,తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నది

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ బ్యూరో.మార్చి 3(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు' సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో తోపాటు, మర్రిగూడ గ్రామంలో పర్యటించారు.ముందుగా తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కును హై మాస్ట్ లైట్లను, నిర్మాణంలో ఉన్న బైపాస్ సెంట్రల్ మీడియన్ పనులను పరిశీలించారు .అక్కడే ఉన్న కూరగాయలు ,పండ్లు, పూలు అమ్మే వ్యాపారులతో మాట్లాడారు. ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కు స్థలాన్ని విస్తరిస్తామని, అంతేకాక మంచి లైట్లు ఏర్పాటు చేయడమే కాకుండా, నీటి ఫౌంటెన్ ఏర్పాటు చేసి వ్యాపారులు సులభంగా వ్యాపారం చేసుకునేందుకు అనుగుణంగా ఉండేలా పెద్దనైన పొడవాటి చెట్లు నాటించి నీడ కల్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులతో వ్యాపారం ఎలా నడుస్తున్నదని ? ఎంత లాభం వస్తున్నదని? పిల్లలు, వారి చదువు? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక గృహ జ్యోతి పథకం కింద రెండు వందల రూపాయల లోపు బిల్లు వచ్చే వారికి రాష్ట్రం ప్రభుత్వం విద్యుత్ బిల్లు మాఫీ చేసిన విషయాన్ని తెలిపారు. మార్చి 11వ తేదీ నుండి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని ,ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. మర్రి గూడెంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. గ్రామపంచాయతీ వద్ద గృహ జ్యోతి లబ్ధిదారులతో మంత్రి మాట్లాడుతూ గృహజ్యోతి కింద అర్హులైన వారందరూ ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీని మార్చి ఒకటి నుండి అమలు చేస్తున్నదని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జీరో బిల్లును మీటర్ నుండి తీసి లబ్ధిదారులకు అందజేశారు.మంత్రి వెంట నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రవికుమార్ , విద్యుత్ శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు పాశం రామ్ రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలి

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి**



**నల్గొండ బ్యూరో, మార్చి 3(నినాదం న్యూస్):**5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవి స్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలి యో చుక్కలు వేయించాలని అన్నారు . ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్ర మంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారు లకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేప ట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి ,జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరిం టిండెంట్ డాక్టర్ నిత్యానంద,, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు...

**కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి**

**కోదాడ, మార్చి 3 (నినాదం న్యూస్):** అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.... కోదాడ రూరల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా, గంజాయి రవాణా, పిడిఎస్ అక్రమ రవాణాపై మరియు పేకాట పై నిఘా ఉంచామని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద సైతం ఎప్పటికప్పుడు ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు చేస్తున్నామన్నారు.యువత గంజాయికి అలవాటు పడకుండా పూర్తిస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అదేవిధంగా తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనలో మార్పు కనిపిస్తే పిలిచి మాట్లాడే ప్రయత్నం చేయాలన్నారు. పూర్తిస్థాయిలో పోలీసులు అందుబాటులో ఉంటారని ఎవరైనా అక్రమంగా రవాణాకు పాల్పడినట్లు సమాచారం ఉంటే తప్పనిసరిగా... కోదాడ రూరల్ సీఐ, 8712686010, కోదాడ రూరల్ ఎస్సై 8712686043 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు...

# ధరణి బాధలు...




- భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు
- సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 6, 88 అర్జీలు
- ఈ 9 వరకు పరిష్కారంపై దృష్టి
- మండలానికి మూడు ప్రత్యేక బృందాలు
- రికార్డు చేయనున్న ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ
- క్షేత్రస్థాయిలోనే పరిశీలనకు ప్రభుత్వం ఉత్తర్వులు

**కోదాడ, మార్చి 3 (నినాదం న్యూస్):** కొంతకాలంగా భూ సమస్యలు పరిష్కారం కాకుండా తహసిల్దార్, కలెక్టర్ల లాగిన్ లో అపరిశృతంగా ఉన్నాయి. ధరణి పోర్టల్లో ధరఖాస్తులు త్వరిత గతిన పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ మద్యకాలంలో మార్గదర్శకాలను జారీ చేసింది. ధరణిలోని అపరిశృత ధరఖాస్తులకు మోక్షం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. అధికారంలోకి రాకముందు నుండే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చింది. భూ సమస్యలు పరిష్కారం కాకుండా లోపాలు చోటుచేసుకోవడంతో రైతులు నష్టపోతున్నారని ధరణి ప్రక్షాళనకు కాంగ్రెస్ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ధరఖాస్తుల పరిష్కారానికై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలోనే పరిశీలించేలా చర్యలు చేపట్టారు....

**కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్...** ఈ నెల 9 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. మండల స్థాయిలో విచారించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో సైతం విచారించాలని ప్రభుత్వం ఆదేశించింది. మార్చి 9 నాటికి పెండింగ్లో ఉన్న ధరణి ధరఖాస్తులన్ని పరిష్కారం చేయాలని ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఎంతో కాలం తరువాత ధరణి అర్జీలకు మోక్షం కలుగుతుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారంపై ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని కూడా ఏర్పాటు చేసింది. కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు చేపట్టింది. అన్ని స్థాయిలలో విచారణలు చేపట్టాలని పరిశీలించాలని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాలని ఆదేశించడంతో అధికారులు స్పెషల్ డ్రైవ్లో నిమగ్నమయ్యారు. ఒకవేళ ధరఖాస్తులను తిరస్కరిస్తే కారణాలను సైతం భూ యజమానులకు తెలియజేయాలని ఆదేశించారు. తహసిల్దార్ నుండి భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సీసీఎల్ఎ) వరకు పలు రకాల ధరఖాస్తులను పరిశీలించే అధికారులను వికేంద్రీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్లు, ప్రత్యేక బృందాలను తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

**సూర్యాపేట జిల్లాలో 6,88 అర్జీలు,... తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్,**

రెవెన్యూ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసే ఈ బృందాలలో సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను నియమించాల్సి ఉంటుంది. పెండింగ్ ధరఖాస్తులను మాడ్యుల్ లేదా గ్రామాల వారీగా ఈ బృందాలకు అప్పగించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించిన ధరఖాస్తులను భద్రపరచాలి. తగిన డాక్యుమెంటల్ను పరిష్కరించని పక్షంలో ధరఖాస్తుదారుడికి తెలియపరిచి తెప్పించుకుంటున్నారు. తహసిల్దార్లు ఏడు రోజుల పాటు ఆరు డివోలు, మూడు రోజులలోపు, అదనపు కలెక్టర్లు మూడు రోజులు, కలెక్టర్లు ఏడురోజుల లోపు, పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. తొలి విడతలో పలు మ్యాడ్యూల్లను పరిష్కరించనున్నారు. భూ సమస్య, కోర్టు ఉత్తర్వులతో జారీ చేసిన పాస్ పుస్తకాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ఆస్తులు, పాస్ పుస్తకం లేకుండా నాలా మార్పిడి, ఆధార్ సమస్యలు, వారసత్వ హక్కుల కల్పన, ఖాతాల విలీనం, పాస్ పుస్తకంలోని వివరాలను సరిచేయడం, పట్టా భూములుగా మార్చడం, తదితర సమస్యలను పరిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామాల వారీగా ధరఖాస్తుల పరిశీలన ప్రారంభించారు. అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తహసిల్దార్ స్థాయిలోనే నివేదిక అందజేయాల్సి ఉంటుంది. ఒక్క ధరఖాస్తు కూడా పెండింగ్లో ఉండకుండా చూస్తున్నారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతున్నారు. లేని పక్షంలో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. నల్లగొండ జిల్లాలో 25వేల అర్జీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 7,500ల అర్జీలు, సూర్యాపేట జిల్లాలో 6,88 అర్జీలు, గత ఏడాది డిశంబర్ నాటికి ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

**ఇక తొలగనున్న రైతుల ఇబ్బందులు...** స్పెషల్ డ్రైవ్తో ధరఖాస్తులన్ని పరిష్కారం కానున్నాయి. పలువురు రైతులకు పట్టా భూమి ఉన్నప్పటికి ధరణిలో ప్రభుత్వ భూమిగా సూచించడం తదితర కారణాలతో కొంతకాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టాదారు పాస్పుస్తకాల్లో పేరు తప్పుగా పడడం, విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు, మిస్సింగ్ సర్వే నెంబర్లు సైతం చోటుచేసుకున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికై రైతులు కొంతకాలంగా తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సీసీఎస్ఏ వరకు కూడా వెళ్లిరావాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే రైతుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ధరణి పెండింగ్ ధరఖాస్తులన్ని పరిష్కరించాలని ఆదేశించి స్పెషల్ డ్రైవ్కు నిర్ణయించింది. అన్ని రకాల మ్యాడ్యులలో వచ్చిన ధరఖాస్తులను ఆర్డీవోలు పరిష్కరిస్తున్నారు. ధరఖాస్తులను తహసిల్దార్లకు పంపించి విచారణ నివేదిక తెప్పించుకుంటున్నారు. సమస్యలను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల స్థాయిలో పరిష్కరించనున్నారు. ధరఖాస్తుదారుల వద్ద ఉన్న ఆధారాలతో పాటు రెవెన్యూ అధికారుల రికార్డులను బృందాలు పరిశీలిస్తున్నాయి. అవసరం అనుకుంటే భూమిని కూడా పరిశీలిస్తున్నారు. ఏది వదిలి పెట్టకుండా రైతులు నష్టపోకుండా ఉండేందుకు సర్వేను కొనసాగిస్తున్నారు. ఈ నెల 9 నాటికి ధరణి అర్జీలపై స్పెషల్ డ్రైవ్ పూర్తి గావించి రైతులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్ కార్యాలయాల్లో అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పెండింగ్ ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ధరణి సమస్యలకు పరిష్కార మోక్షం కలుగనుంది.

## ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలి

**దామరచర్ల సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్**



**మిర్యాలగూడ, మార్చి 3(నినాదం న్యూస్):** దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో నరసాపురం, శాంతినగర్, తిమ్మాపురం, కల్లేపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి ఆ రైతులను ఆదుకోవాలని దామరచర్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ డిమాండ్ చేసింది. సందర్భంగా వారు మాట్లాడుతూ దామరచర్ల మండలంలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు వరి, మిర్చి, పండ్ల తోటలో చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయి. ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో మరియు మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరుగుతుంది. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారు. అదేవిధంగా దామరచర్ల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగము ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్ దయానంద్ ఎర్ర నాయక్ కోటిరెడ్డి బాలు విజయ్ రైతులు కామ్లా పాండు పర్స్య బాలు నాగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలలో రాచర్ల పాత్ర చెరగనిది

**ప్రజాస్వామ్య బద్ధపాలన ప్రజల ఆకాంక్ష - చీమలపాడులో రాచర్ల మహాలక్ష్మి సంస్మరణ సభలో వక్తలు**



**కారేపల్లి, మార్చి 03 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్య బద్ధపాలన ప్రజలు ఆకాంక్ష అని దానికి అనుగుణంగానే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను మట్టి కరిపించి, కాంగ్రెస్కు పగ్గం కట్టారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పీ.సోమయ్య అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం చీమలపాడులో అమరజీవి రాచర్ల మహాలక్ష్మి సంస్మరణ సభ యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సోమయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయకుండా తాత్సరం కూడా ఓటమికి కారణమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చిందని వాటిని అర్హులందరికి అమలు చేస్తేనే ప్రభుత్వం పై భరోసా పెరుగుతుందన్నారు. పాలక, ప్రతిపక్ష నాయకులు భేషాజాలకు పోకుండా నిర్మాణాత్మక పాత్ర పోషించి ప్రజల మెప్పు పొందాలని సూచించారు. కారేపల్లి మండలంలో సీపీఎం నిర్వహించిన ప్రజాపోరాటాలలో రాచర్ల కుటుంబం పాత్ర చెరగనిదని మహాలక్ష్మి భర్త సాయుధపోరాట యోధుడు రాచర్ల జయరామయ్య చీమలపాడు ప్రాంతంలో అమరజీవి మాలోత్ నాను తో కలిసి అనేక పోరాటాలలో పాలుపంచుకోని పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. రాచర్ల కుటుంబం పార్టీకి ఉద్యమకేంద్రమని వారి కుమారులు అమరజీవులు రాచర్ల శ్రీను,శేఖర్లు సైతం కడవరకు పార్టీ కోసం శ్రమించారని కొనియాడారు. మహాలక్ష్మి భర్త జయరామయ్య వెంట నడిచిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాపోరాటాలు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సూరబాక ధనమ్మ, పల్లబోయిన కొండలరావు, మన్నెం బ్రహ్మయ్య, సర్వయ్య, కరపటి రాంబాయమ్మ, ఎరిపోతు భద్రయ్య, మాలోత్ శోభన్ మాలోత్ రామకోట, వీరస్వామి, కిషన్, రణధీర్, మహాలక్ష్మి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలి - మదన పోచమ్మ ఆలయ దర్వాజా ఎత్తుటలో గ్రామ పెద్దలు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 03 నినాదం న్యూస్ :** కాటారం మండలంలోని గారేపల్లి గ్రామ పోచమ్మ దేవాలయానికి దర్వాజను గ్రామస్తులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పోచమ్మ ఆలయం వద్ద పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మదన పోచమ్మ గుడి దర్వాజా ఎత్తడం జరిగిందని అదేవిధంగా ఇందుకు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగిందని వారు తెలిపారు రానున్న రోజుల్లో ఆలయ నిర్మాణానికి అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోలియో చుక్కలు వేయిద్దాం...

### పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

**కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్**



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం న్యూస్)** ప్రతి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలను వేయించి, పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. పోలియో దినిత్సవం సందర్భంగా మౌలాలి లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ లో, ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మూడు రోజుల పాటు పోలియో చుక్కల కార్యక్రమంను ప్రభుత్వం 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లాంటి అనేక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, కె నరసింహ, జగదీష్, చంద్రకాంత్, మల్లేష్, అరుణ్, భాగ్యరాణి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03 ( నినాదం న్యూస్):** విద్యార్థులు తన ఉపాధ్యాయులతో నిర్వహించుకునే ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ మారోజు భారతి విజయ్ కుమార్ అభిప్రాయ పడ్డారు. 2008-09 సంవత్సరపు విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోదనతో పాటు సమాజంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు. పట్టుదలతో చదివిన ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. మున్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్,ఊటుకూరి రవీందర్, దామళ్ళ యల్లయ్య,గంట యల్లయ్య,విజయ,నిర్మల,పూర్వక విద్యార్థులు వినయ్,అశోక్,ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో ఆర్థిక గడ్డు పరిస్థితులను గట్టెక్కించే ప్రయత్నాలు సాగడం లేదు. రూపాయి విలువ క్రమంగా పడిపోతోంది. బంగారం, వెండి ధరలు సామాన్యులకు దూరంగా ఉన్నాయి. గృహనిర్మాణరంగం గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్న ధోరణి కొనసాగుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో మధ్యతరగతి వారు కనీసం ఓ ఫ్లాట్ కూడా కొనలేని దుస్థితి ఉంది. పెరుగుతున్న సిమెంట్, ఐరన్, ఇతర సామాగ్రిధరలకు తోడు బిల్డర్ల దోపిడీ కారణంగా ప్రజలకు గృహం అన్నది కలలా తయారయ్యింది. ఈ పరిస్థితులను అధ్యయనం చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. బియ్యం ధరలు నానాటికి పెరుగుతున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా బియ్యం ధరలు అదుపులోకి రావడం లేదు. గ్యాస్, ఇళ్లు ఇచ్చాం.. బాత్ రూమ్‌లు కట్టించాం.. వికసిత భారత్ అంటూ ప్రకటనలతో ఊదరగొడుతున్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి నేతలు మోడీ జపం చేయడం తప్ప సమస్యలను అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వడం లేదు. ఇకపోతే ఉద్యోగాల కల్పన జరగడం లేదు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించే కార్యక్రమం చేయడం లేదు. ఐటి ఉద్యోగాలు ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిరది. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంటోంది. స్వదేశంలోనూ, విదేశంలోనూ వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో తెలుస్తుంది. పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా...సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తు న్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తు న్నాయి. ఈ చర్య సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. ఆయా దేశాల ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోవడం లేదు. ఇకపోతే ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులేనన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. ఇంత జరుగుతున్న మనదేశంలో పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదు. అధికారంలో ఉంటూ దోపిడీలకు పాల్పడుతున్నారు తప్ప అభివృద్ధి గురించి, ప్రజల గురించి ఆలోచించడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఉద్యోగాలు పోయిన వారికి వారు అండగా నిలుస్తారన్న ఆశా లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 965 కంపెనీలు 1.50లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాయి. 2023లో కూడా ఈ తొలగింపు పక్రియ కొనసాగింది. ఇప్పటికీ తొలగిస్తూనే ఉన్నారు. ఒక్కో నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే పక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టు కున్న టెకీల సంఖ్య 25 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లోనూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందరగోళంగా మారింది. దీనికితోడు హెచ్ 1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమయానికి గురిచేస్తున్నాయి. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు. ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. గుడ్డిలో మెల్లలాగా వీటిలో కొన్ని సంస్థలు ముందస్తు నోటీస్‌తో పాటు, కొంత మేరకు పరిహారం ఇస్తున్నాయి. మరి కొన్ని సంస్థలు అటువంటివేమి లేకుండానే లే ఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని అత్యవసర సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిపిస్తున్న పలు కంపెనీలు తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతున్నాయి. ఇంతకన్నా దారుణం మరొటి ఉండదు. ఇలాంటి వారికోసం ఏం చేయాలో మన ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, వీరికి భృతి కల్పించడంపై చర్యలు తీసుకోవాలి. ఇది కేంద్రం బాధ్యత మాత్రమే కాదు. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఉమ్మడిగా ఆలోచన చేయాలి. ఉద్యోగాలు వెతుక్కుంటూ వెళ్లి విదేశాల్లో స్థిరపడుతున్నారని భావిస్తున్న తరుణంలో ఇక్కడి వారికి తీరని మానసిక క్షోభను తెచ్చి పెడుతోంది. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం భరోసా ఇవ్వడం లేదు. ఆదుకుంటా మన్న ఉపశమన వాక్కులు కూడా రావడం లేదు. పెద్ద సంఖ్యలో భారతీయ యువత విదేశాలలో రోడ్డున పడుతున్నా ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. దేశీయంగా కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు. విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు భరోసా కలిగించే చర్యలు చేపట్టాల్సిన పాలకులు కనీస చర్చ కూడా చేయడం లేదు. పార్లమెంటులో సమస్యలు చర్చించడం లేదు. ఈ సమయంలో ఓటర్లు రేపటి ఎన్నికల్లో పాలకులను నిలదీయాలి. ఇలాంటి సమస్యలపై చర్చ పెట్టాలి. గ్రామస్థాయిలో పార్టీల తీరును ఎండగట్టాలి.

## పదేళ్లుగా రాష్ట్రంలో నియంతృత్వ పాలన: హరగోపాల్

**హైదరాబాద్ :**
రాష్ట్రంలో గత పదేళ్లలో నియంతృత్వ పాలన సాగిందని పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. అణచివేత లక్ష్యంగా పాలన సాగిందన్నారు. ప్రజాస్వామ్య, పౌర హక్కులను అణిచివేసే విధంగా దాడులు జరిగాయన్నారు. ఉపా చట్టం రాష్ట్రంలో ఉపయోగించినట్లుగా ఎక్కడ జరగలేదన్నారు. ఈ చట్టం కింద 200 మందిపై కేసులు నమోదు చేశారని తెలిపారు. పదేళ్లలో విద్యారంగం పూర్తిగా విధ్వంసమైందని.. ఇన్నేళ్ల తర్వాత స్వేచ్ఛగా సభలు పెట్టుకునే అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు చదువును దూరం చేసేలా వర్సిటీలను గత సర్కార్ దెబ్బతీసిందన్నారు ప్రొఫెసర్ వెంకట నారాయణ. ప్రజాస్వామ్య వాదులు సెక్రటరియట్ లో పదేళ్ల తర్వాత అడుగు పెట్టామన్నారు పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు రవిచందర్ అన్నారు.

## ముంబై బాంబు పేలుళ్ల కీలక సూత్రధారి మృతి

**గుండెపోటుతో మరణించినట్లు నిఘా వర్గాల వెల్లడి**

ముంబై : 26/11 ముంబై బాంబు పేలుళ్ల ప్రధాన సూత్రధారి, లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అజామ్ ఛీమా మృతి చెందినట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్ లో గుండె పోటుతో ఆయన మరణించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఆయన అంత్యక్రియలు ఫైసలాబాద్‌లోని మల్కన్‌వాలాలో పూర్తైనట్లు సమాచారం. 15 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ఎంటరైనన ఈ ముఠా తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ సహా అనేక ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులు జరిపారు. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి అజామ్ ఛీమా కీలక సూత్రధారిగా గుర్తించారు. దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులకు అజామ్ శిక్షణ ఇచ్చినట్లు అమెరికా నిఘా వర్గాలు వెల్లడిరచాయి. దీంతో అతని పేరును మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చింది. 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు కూడా అజామ్ సూత్రధారిగా వ్యవహరించారు. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉందని అప్పట్లో తేల్చారు. ఈ పేలుళ్లలో 188 మంది ప్రాణాలు కోల్పోగా.. 800 మంది దాకా తీవ్రంగా గాయపడ్డారు.



## రష్యా ఊహకు అందనంతగా ప్రతిఘటన!

**ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకోవడంలో విఫలం**

**రెండేళ్లుదాటినా ముగింపు దశకు చేరని యుద్ధం**

**మాస్కో :**
రెండేళ్లయినా రష్యా అడపాదడపా తన దాడులను ఇంకా కొనసాగిస్తూనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికి ప్రజలను స్వేచ్ఛగా బతికించడంలో రష్యా ముందుకు రావడం లేదు. అందుకే ఉక్రెయిన్ కూడా గట్టిగానే జవాబిస్తూ వస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి ఇంత భయంకరంగా ఉంటుందని బహుషా రష్యా కూడా ఊహించి ఉండదు. ఒకటి రెండు రోజుల్లో సునాయాసంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవచ్చన్న పుతిన్ అంచనాలు తలకిందులయ్యాయి. రెండేళ్లు దాటినా ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకోలేక పోయింది. రష్యా దాడులకు ధీటుగా ఏడాదిగా ఉక్రెయిన్ ఎదురుదాడి చేస్తూనే ఉంది. తన దేశ అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే రష్యాను గట్టిగా ఢీకొంటోంది. మరోవైపు అమెరికా తదితరదేశాలు కూడా మద్దతును పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో నష్టపోతున్న దేశాలు కూడా మెల్లగా గొంతువిప్పి రష్యా తీరును ఎండగడుతున్నాయి. రష్యాలో కూడా ఈ యుద్ధం పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మరోవైపు రష్యా సైనికులు వేలల్లో మరణిస్తున్నారు. ఈ క్రమంలో మెల్లగా ప్రపంచ దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అలాగే సైనిక సాయం అందించేందుకు ముందుకు వస్తున్నాయి. పరిస్థితులు చేజారుతాయన్న భయంతో ఆయా దేశాలు కొంత వెనకడుగు వేస్తున్నాయి. లేకపోతే ఈ పాటికి ఉక్రెయిన్‌కు మద్దతుగా అనేక దేశాలు యుద్ధరంగంలోకి దిగేవే. అలాగే ఆర్థిక ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా కుదేలవుతోంది. అణుబాంబు బూచి చూపుతున్న పుతిన్ ..ప్రపంచంలో తన ప్రతిభను పూర్తిగా కోల్పోయారు. ఆయా దేశాలు ఇప్పుడు పుతిన్‌ను చూసి ఏవగించుకుంటున్నాయి. పుతిన్ కూడా బహుశా యుద్ధం ఇంత దారుణంగా ఉంటుందని ఊహించి ఉండరు.ఒకటి రెండురోజుల్లో ఉక్రెయిన్ దారికి వస్తుందని కదన రంగంలోకి దిగి ఉంటారు. కాకపోతే అంత ఈజీ కాదని ఇప్పుడు తెలిసి ఉంటుంది. మరోవైపు తమ లక్ష్యం పూర్తయ్యే దాకా సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా ప్రకటించింది. అడపాదడపా దాడులతో భయపెడుతూనే ఉంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా ఉక్రెయిన్ మాత్రం బాగా దెబ్బతింది. దీన్ని పునర్నించుకోవడం ఇప్పట్లో సాధ్యం అయ్యే పనికాదు. తమను ఒంటరి చేయొద్దని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రపంచ దేశాలను ఇప్పటికే వేడుకున్నారు. ఉక్రెయిన్‌కు ఇయు సాయం కావాలని కోరారు. అణు యుద్ధం వచ్చే ప్రమాదముందని, దీనిని ఎదుర్కొనేందుకు అణు దళాలు అప్రమత్తంగా ఉండాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు. మూడో ప్రపంచ యుద్ధం తప్పదని అంతా భావించారు. కానీ అది రాష్యాకు కూడా ప్రమాదమని రష్యాన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇకపోతే పుతిన్ మరింత పట్టుదలగా ఉక్రెయిన్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారు. పౌరులు చనిపోతున్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. అందుకే ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకునే క్రమంలో వరుస రాకెట్ దాడులు, పేలుళ్లతో ఉక్రెయిన్ రగులుతోంది. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న ప్రమాదాలను తిప్పికొట్టే క్రమంలో తనను తాను రక్షించుకునేందుకు అవసరమైన ప్రధాన లక్ష్యాన్ని చేరుకునే వరకూ ఉక్రెయిన్‌లో చేపట్టిన ప్రత్యేక సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా రక్షణ శాఖ మంత్రి తెలిపారు. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న సైనిక పరమైన ముప్పు నుంచి రక్షించుకోవడమే రష్యా ముందున్న ప్రధాన లక్ష్యం. మా దేశంపై పోరాడేందుకు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్ ప్రజానీకాన్ని పావుగా వాడుకోవాలని చూస్తున్నాయి. ఈ దుర్మార్గాన్ని సహించం. ఈ ముప్పును తిప్పికొట్టే దాకా ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. అయితే ఏడాదిగా ఇప్పటికే ఇరు దేశాలు ఎంతో నష్టపోయాయి. ఉక్రెయిన్‌లో తక్షణమే యుద్ధాన్ని నిలిపేయాల్సిన అవసరం ఉంది. ఇరుదేశాల నాయకులు శాంతిమార్గం పట్టాలి. పుతిన్‌ను ప్రపంచం ఏకాకి చేయాలని బైడెన్ పిలుపు ఇచ్చారు. అప్పటి వరకు ఉక్రెయిన్ బిక్కుబిక్కుమంటూనే పోరాడుతోంది. ఇది ఎంతకాలం అన్నది చూడాలి. రష్యా కూడా ఇది ఎంత తొందరగా యుద్ధాన్ని ముగిస్తే అంతమంచిదే.

## బిఆర్ఎస్‌కు, బిజెపిలకు చెక్

**పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా ప్రచారం**

**హైదరాబాద్ :**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలే అవుతోంది. విపక్ష పార్టీల సవాళ్లను స్వీకరిస్తూనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాల్లో సిఎం రేవంత్ రెడ్డి బృందం నిరంతరంగా కృషి చేస్తోంది. ఆడంబరాలకు పోకుండా, అనవసర ఖర్చులు చేయకుండా ఉన్నంతలో సమస్యలను పరిష్కరించడం ఎలా అన్నదిశగా పయనిస్తోంది. చేపడుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుండడంతో ఇకనేరుగా ప్రజల్లోకి వెళ్లాలని పిపిసి అధ్యక్షుడు రేవంత్ యోచిస్తున్నారు. ఈ క్రమంలో గడప గడపకూ బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను చేరవేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నేరుగా ప్రజల్లోకి వెళ్లడం ఉత్తమమని భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా ప్రాజెక్టుల అక్రమాలు, గత పాలకుల అవినీతి తదితర అంశాలను జోరుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు చర్చిస్తున్నారు. అలాగే పదేళ్ల బిజెపి పాలనలో జరిగిన నష్టాలను కూడా లెక్కించే పనిలో ఉన్నారు. దీంతోపాటే కాంగ్రెస్ నేతలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే యత్నం కూడా చేయాలన్న సంకల్పంతో ఉన్నారు. ఈ క్రమంలో అధికార బిర్ఎస్, బీజేపీలకు ధీటుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ నేత పావులు కదుపుతున్నారు. అధికారంలోకి రావడానికి పార్టీకి కలిసొచ్చిన అంశాలను ముందుకు తీసుకుని వెళ్లడం ముఖ్యమని భావిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా అవతరించేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఈ పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో క్యాడర్ ఉన్న కాంగ్రెస్‌లో కదలికను తీసుకువచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో కదలిక తీసుకుని రావాలని సిఎం అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచే ఈ ప్రయత్నం ఉంటుందనీ చెబుతున్నారు. 6న బహిరంగ సభ నిర్వాహించే అవకాశాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్‌కు ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలచుకోవడమే ఉత్తమమని పలువురు నేతలు కూడా అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేపట్టే యోచనలో సిఎం రేవంత్ ఉండగా... ముఖ్యనేతల భాగస్వామ్యం ఉండాలంటూ తెరపైకి డిమాండ్లు వస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో అంతా ఉమ్మడి పోరాటమనే భావన రావాలనిచూస్తున్నారు. టీపీసీసీలో ఏకాభిప్రాయం రాకుంటే కెసిఆర్‌ను ఎదుర్కోవడం కష్టమని, దీనిని అలుసుగా తీసుకుని బిఆర్ఎస్ విమర్శలు గుప్పించ గలదని బావిస్తున్నారు. జోరుగా ప్రచార కార్యక్రమాలు చేపడితేనే కార్యకర్తల్లో ఉత్సాహం, పార్టీలో కదలికా వస్తుందని నేతలు కూడా అభిప్రాయ పడుతున్నారు. కాంగ్రెస్ నేతలంతా కలిసి కట్టుగా ఉన్నారన్న సంకేతం జనంలోకి పంపేందుకు ముఖ్యనేతలు అందరూ ఎవరికి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారు పాదయాత్ర చేపట్టాలన్న వాదనమూ కొందరు నేతలు తెస్తున్నారు.

## బీజేపీకి ఎంపీ జయంత్ సిన్హా రాజీనామా

**న్యూఢిల్లీ:**
బీజేపీకి మరో ఎంపీ రాజీనామా చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించవద్దని బీజేపీకి ఎంపీ జయంత్ సిన్హా పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరారు. ప్రత్యక్ష ఎన్నికల బాధ్యతల నుంచి తనను తప్పించాలని కోరుతూ ఇవాళ (శనివారం) పార్టీ అధ్యక్షుడు జెపీ నడ్డాకు లేఖ రాశానని జార?ండ్‌లోని హజారీబాగ్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని ఇతర దేశాలలో వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తాను కృషి చేయవలసి ఉందని ఆయన తెలిపారు. అయితే ఆర్థిక, పాలనాపరమైన అంశాలకు సంబంధించి పార్టీ కోసం తన సేవలను కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పలువురు సిట్టింగ్ ఎంపీల స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని బీజేపీ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఇక ఎన్డీయె కూటమిని వీడనన్న నితీశ్

**పట్నా :** ప్రధాని మోదీబిహార్ పర్యటన ముగిసింది. ఆయన శనివారం ఒక్క రోజే రూ.34,800 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఔరంగాబాద్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో సీఎం నితీశ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితీశ్(ఔతిబితిబర ఐబీప జీస) మాట్లాడుతూ.. 'నేను ఇది వరకు ఆ పార్టీ, ఈ పార్టీ అంటూ మారేవాడిని. ఇప్పుడు ప్రధాని మోదీకి మాట ఇస్తున్నా.. ఇకపై ఎక్కడికి వెళ్లను. చివరి వరకు ఎన్డీఏ కూటమితోనే ఉంటా' అనగానే మోదీ మోములో నవ్వులు విరిశాయి. మహాఘట్‌బంధన్ కూటమిని వదిలిపెట్టాక నితీశ్‌కు చెందిన జేడీయూ పార్టీ ఎన్డీఏలో చేరిన నెల తరువాత మోదీతో కలిసి మాట్లాడారు.

## యువతకు చోదశక్తిగా స్వామి వివేకానంద

**చికాగో ప్రసంగంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు**

**స్వామితో ప్రేరణ పొందిన సిస్టర్ నివేదిత**

బలహీనతల్ని తొలగించుకో. పౌరుషాన్ని ప్రసాదించుకో. మనిషిగా మసలుకో. లే..... లెమ్ము అంటూ యువతను జాగృతం చేసిన వేదాంత భేరి స్వామి వివేకానంద. భారతదేశాన్ని ప్రేమించడమెలాగో, ఉద్ధరించడమెలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద! దేశ ప్రజలందరికి ఆత్మవిశ్వాసం క్రియా శూరత్వం కావాలి. ఈ అవసరం నాకు స్పష్టంగా కనిపిస్తుంది అని నొక్కి చెప్పారు. భగవంతుడి పట్ల నమ్మకం లేనివాడు నాస్తికుడు అనేది ఒకప్పటి మాట. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములోనే కాకుండా, సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగ పడుతుంది. అందుకే ఆయన చికాగో సర్వమత సమ్మేళనంలో చేసిన ప్రసంగం నేటికీ చిరస్మరణీయంగా నిలిచిపోయింది.



మహోన్నతమైన ఆదర్శం ఎన్నుకుని నీ జీవితాన్ని మలుచుకోవాలని అంటాడు. భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయన ఒక్కడే తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశుపక్ష్యాదులతో సహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్ఛంనీచం లేకుండా తనతోనే ఉన్నట్లు భావించాలని అంటారు. సరిగ్గా గీతోపదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధనలను ఆయన తన వాక్యాల్లో సూటిగా చెప్పారు. మనిషిలో అహం తగ్గి, ఇతరులను ప్రేమించాలన్న భారతీయ ఐతిహ్యాలకు ప్రతీకగా వివేకానందుడి ఉపన్యాసాలు ప్రేరణగా నిలిచాయి. అందరు తన వారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. ఆయన బోధనలు, అనుసరించిన మార్గాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తాయి. పిరికితనానికి మించిన మహాపాపం ఇంకోటి లేదు. ఒక దెబ్బతింటే రెట్టింపు ఆవేశంతో పది దెబ్బలు కొట్టాలి, అప్పుడే మనిషినని అనిపించుకొంటావు. పోరాడుతూ చనిపోయినా ఫర్వాలేదు. కాని పోరాటం అవసరం అంటాడు. ఆత్మవిస్వాసం లేకపోవడం అనేది క్షమించరాని నేరం. గొప్ప వ్యక్తుల జీవతాలన నిశితంగా పరిశీలిస్తే వారిని నడిపించింది ఆత్మవిశ్వసమేనని తెలుస్తుంది. ప్రేమ... డబ్బు... జ్ఞానం.. చదువు... దేనికోసమైనా తపనపడుతూ పిచ్చివాడై పోయేవాడికి అది తప్పకుండా దొరుకుతుందంటాడు. అందుకోసం మనం ఉడుంపట్టు లాంటి పట్టుదల, సంకల్పబలం, శ్రమించే తత్వం కనబర్చాలని ఉద్బోధించాడు. అతడి జీవితంపై రామకృష్ణ పరమహంస ప్రభావం ఎంతగానో ఉంది. సామాన్యుడిగా ఉన్న నరేంద్రుడు వివేకానందుడిగా మారడానికి గురువుగా రామకృష్ణ పరమహంస ఎంతగానో ప్రభావితం చేస్తాడు. జీవితంలో గురువు అవసరం ఎంతగా ఉంటుందో పరమహంస వల్ల తెలుస్తుంది. పేదవారి సేవతో భగవంతుని సేవ అనే పదాన్ని ప్రతిపాదించి అది వివేకానందుడికి బోధించడం వల్లనే ఇవాళ రామకృష్ణ ఆశ్రమాలు సేవలో తరిస్తున్నాయి. వ్యక్తిగత మోక్షం పై వ్యామోహం కూడా వదిలివేసి, ఇతరులను బంధవిముక్తులను చెయ్యడమే మనిషికి జ్ఞానోదయము అని నమ్మిన మనిషి రామకృష్ణ పరమహంస. అదే వేదవాక్కుగా జీవించి దరిద్ర నారాయణులకు సేవచేయడమే పరమౌషధమని నమ్మిన వ్యక్తి వివేకానందుడు. వేదాంత సారాన్ని ఒక్కముక్కలో రామకృష్ణుడు చేసిన బోధనలు వివేకానందుడి గతిని మార్చాయి. అందుకే స్వామి వివేకానందను కలుసుకొని, ఆయన సాంగత్య భాగ్యం పొందిన విషయాలను ఘనంగా చాటారు సిస్టర్ నివేదిత. ఆయన ప్రభావం పాశ్చాత్యదేశాల వైఖరినే ఆమూలాగ్రం మార్చివేసి ఉంటుందని సోదరి నివేదిత వ్రాసింది. పాశ్చాత్య దేశాలకు మాత్రమే కాదు, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికే అన్వయించే భావన స్వామిది. స్వామి వివేకానంద అమృత వాక్కులు నిత్య సత్యాలు.

# ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలి

## మేయర్ నీలా గోపాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్)** జాతీయ ఇమ్యునైజేషన్ దినోత్సవం పురస్కరించుకొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ విధిగా పోలియోచుక్కలు వేయించుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీల గోపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా(నిండు జీవితానికి రెండు చుక్కలు) మేయర్ ఆదివారం 12వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో చుక్కల పంపిణీ, వాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించి,చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అప్పడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని,అందుకు చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ ఆయా డివిజన్ పరిధిలో వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కేంద్రాలలోఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల వివరాల్ని తీసుకొని మార్చి 4,5వ తేదీలలో ఇంటింటికీ తిరిగి వైద్య సిబ్బంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి,వైద్య ఆరోగ్య అధికారి డా.నిర్మల, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, 12వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు,వైద్య ఆరోగ్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ మహిళా నేత రఫియా బేగం కాంగ్రెస్‌లో చేరిక

**కొలను హనుమంత రెడ్డి కొలను శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో పార్టీకి కండువా కప్పుకున్న రఫీ ఆ బేగం**



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ 23వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రఫీయా బేగం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఫియా బేగం మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించలేదని, ఆ పార్టీ అధిష్టానం ఒంటెద్దు పోకడ తో బి ఆర్ ఎస్ పార్టీ సామాన్య ప్రజల నుంచి దూరం అయిపోతుందన్నారు. అదే తరుణంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఆకర్షిత పథకాలు 6 గ్యారెంటీలకి ఆకర్షితురాలనై పార్టీలోకి చేరుతున్నాట్లు ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.బిక్కన్ షా, మరికొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## గాయత్రీనగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే కేపీ





**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** జీడిమెట్ల డివిజన్ గాయత్రినగర్‌కాలనీలో 36 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని నేను చేసిన అభివృద్ధిని చూసి ముచ్చటగా 3వసారి 85576 ఓట్ల భారీ మెజా ర్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు, గాయత్రి నగర్ కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో గాయత్రి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తూ కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, శ్రీదేవి రెడ్డి, గాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుమేర్ సింగ్, అచ్యుత్ రావు, శర్మ,రాజు, విజయ్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, వయొలెట్ జార్జి, సంతోషి, సుధ, సంధ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం, దేహ దారుఢ్యం

**ఎమ్మెల్యే కేపీ వివేకానందు**





**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్) :** సైక్లింగ్ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడం,దేహ దారుఢ్యం కలుగుతుందనీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. జీడిమెట్ల విలేజ్ డెకాథ్లోన్ లో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ అధ్వర్యంలో నిర్వహించిన"పెడల్లింగ్ 7 వ సంవత్సరం వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, వెటర్నన్ అథ్లెట్ – ఎం.ఎల్.ఆర్.ఐ.టి విద్యా సంస్థల అధినేత మరి లక్ష్మణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సైక్లింగ్ దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా అలసటను తొలగిస్తూ చురుకుదనాన్ని పెంచుతుందన్నారు. హైదరాబాద్ నగర ప్రజలను ఆరోగ్యవం తులుగా తీర్చిదిద్దేందుకు లక్ష మంది సైక్లిస్టులను తయారు చేసేందుకు “హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్” సభ్యుల కృషి అభినం దనీయంమన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు మార్చి 03 (నినాదం న్యూస్):** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తల్లిదండ్రులను కోరారు.ఆదివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చోట్ల పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,పార్టీ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపేటలో ఇందిరా గాంధీ విగ్రహ పునరావిష్కరణ

**కాంగ్రెస్ జెండా ఎగరవేసిన కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రామంలో పునరుద్ధరణ చేసిన ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శామీర్పేట్ ప్రకాష్ రావు, ఆకుల ప్రేమ్, సురారపు కృష్ణ, పి. మహేందర్ రెడ్డి, వంశీ కృష్ణ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, గండిగూడెం మల్లేష్ కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మార్చ్ 3 (నినాదం న్యూస్) :** నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం చిన్న శ్రీశైలం ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీశైల యాత్ర శివ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే కే పి వివేకానంద, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోల శ్రీకాంత్ తో కలిసి ముఖ్య అతిథి హాజరైనారు. అనంతరం శివ దీక్ష తీసుకున్న స్వాములందరూ అన్నదాన కార్యక్రమం లో పాల్గొని శ్రీశైల యాత్ర బయలుదేరినారు.

## వసంతపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**వసంతపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రమేష్, కృపా సాగర్**



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో పరిధిలోని వసంతపురరి కాలనీ అసోసియేషన్ కమిటీ జనరల్ బాడీ మీటింగ్ ను శనివారం రాత్రి కాలనీ లోని గణేష్ టెంపుల్ హాల్ లో కమిటీ అధ్యక్షులు రమేష్ గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా కమిటీ ఛైర్మన్ మురళీధరరావు, మాజీ కౌన్సిలర్ హాజరయి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనీలో మొట్టమొదట వసంతపురరి వెల్ఫేర్ అసోసియేషన్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అసోసియేషన్ ఏర్పడ్డ తర్వాత అనేక అభివృద్ధి పనులు చేసాము అని కొనియాడారు. గతంలో భారీగా వర్షాలు కురిసే కాలనీలో వందలాది ఇండ్లు నీట మునిగాయి. వెంటనే అసోసియేషన్ బృందం పర్యటించి, నీట మునిగిన కుటుంబాలకు ప్రభుత్వం చేత నష్ట పరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. కరోనా టైం లో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వంచి, గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగుతున్నదని, పార్కులు, స్మశాన వాటికల స్థలాలు భూ కబ్జా దారులు ఆక్రమిస్తే, వారిమీద కేసులు ఫైల్ చేసి చట్ట పరంగా కొట్లాడు తున్నాము. ఈ విధంగా అనేక కార్యక్రమాలు అసోసియేషన్ ద్వారా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం కమిటీ ప్రధాన కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. కమిటీ సమావేశం ప్రతి నెలా జరుపుకోవాలని, ప్రధానంగా కాలనీలోని అన్ని తరగతుల ప్రజల సమస్యలు మాత్రమే చర్చించాలి. అసోసియేషన్ కార్యాలయం ప్రజా సమస్యల అధ్యయన కేంద్రంగా పని చేయాలని, కుల, మతాలకు అతీతంగా పని చేసి, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేయాలన్నారు. పెడదారి పడుతున్న యువతను సక్రమ మార్గంలో పెట్టాలి. కాలనీ లో దొంగ తనాలు జరగకుండా సిసి కెమెరాలు బిగించేలా చర్యలు తీసుకోవాలని, కుక్కల బెడద తగ్గించి, కాలనీ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించి,నిత్యంప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉటూ, అసోసియేషన్ పనిచేస్తుందని కాలనీ వాసులకు భరోసాను కల్పించారు.

**29 మంది సభ్యులతో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక...**

జనరల్ బాడీ ఆమోదం తో 29 మంది తో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ముఖ్య సలహాదారు లుగా ఎంఎస్ఆర్ ప్రసాద్, పి నారాయణ రెడ్డి, ఛైర్మన్ గా మురళి, అధ్యక్షులు గా రమేష్, ప్రధాన కార్యదర్శి గా కృపాసాగర్, కోశాధికారి గా లక్ష్మణ్ గుప్తా, చీఫ్ వైస్ ప్రెసిడెంటు గా బుచ్చయ్య, వైస్ ప్రెసిడెంట్స్ గా సుదర్శన్ రావ్, జైహింద్, వలీ, జాయింట్ సెక్రటరీ లుగా అనిల్, యాదవ రెడ్డి, సునీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా బిక్షపతి, మునుస్వామి, బ్రహ్మాచారి, ప్రచార కార్యదర్శులుగా సంతోష్, రాజేశ్వర్, ప్రసన్న కుమార్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బాల్రెడ్డి, రఘునాథరావు, బాలరాజు, విశ్వనాథం, దయాకర్, సత్యనారాయణ, జనార్ధన్, ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, బిలర్ సత్యనారాయణ లను ఎన్నుకొన్నారు.

## సైన్స్‌ఫెయిర్‌తో చిన్నారుల సృజనాత్మకతను వెలికితీయాలి



**శేరిలింగంపల్లి, మార్చి3 (నినాదం న్యూస్):** సైన్స్ ఫెయిర్ తో చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, చిన్నారుల భవిష్యత్తుకు బంగారుబాట వేస్తున్న కేంబ్రిడ్జి స్కూల్ యాజమాన్యం కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని కేంబ్రిడ్జి స్కూల్ యాజమాన్యం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని స్కూల్ విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను పరిశీలించి వారిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు,నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీతత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు.విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలలలోని విద్యార్థులు విజ్ఞాన,లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయన్నారు.ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదిక గా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందన్నారు.అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని,ప్రదర్శించబడిన కంటెంట్‌తో,సైన్స్ ఎగ్జిబిషన్‌ను చూసే సందర్శకులు విద్యార్థులు చేసిన పని యొక్క దృఢమైన,సంభావిత దృష్టాంతాన్ని కలిగి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకటేష్ నాయక్,డాక్టర్ వాణిశ్రీ,నాయకులు మనెపల్లి సాంబశివరావు,సంగారెడ్డి,ప్రభాకర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**కుత్బుల్లాపూర్, మార్చ్ 3 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ వీరస్వామి బస్తి నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో జరిగిన విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలలో సప్తమాతృకలైన అమ్మవార్లను పూజించడం ఒక భాగమని, అమ్మవారిని పూజించడం ద్వారా చీడపీడలు తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డాక్టర్ హుస్సేన్, మహమ్మద్ యూసుఫ్, పందిరి యాదగిరి, మన్నే బాలేష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, సూర్యకాంత్, ఇంద్రారెడ్డి, కుశాల్ రావు, గజ, సంగమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ‘పల్స్ పోలియో’ను ప్రారంభించిన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం రంగశాయిపేట లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ చిన్నపిల్లలకు పల్స్ పోలియో డ్రాప్స్ వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించినారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పుట్టిన రోజు నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవి, ఎలుగు సుజాత, రాజ్ కుమార్, సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా మహిళా సేవాదళ్ ఉపాధ్యక్షురాలుగా చైతన్య



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా సేవాదళ్ ఉపాధ్యక్షురాలుగా వై చైతన్యను నియమిస్తూ రాష్ట్ర మహిళా సేవాదళ్ చీఫ్ ఆర్గ నైజర్ భవాని త్రివేది చేతుల మీదుగా చైతన్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ పదవి బాధ్యతలను అప్పగించిన వారి అడుగుజాడలలో నడుస్తూ, మల్కాజిగిరిలో తమ వంతుగా సేవాదళ్ మహిళా సంఘాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ స్టేట్ సెక్రటరీ మోమిన్ సఫియా, కంటెస్టెంట్ కార్పొరేటర్ 137 డివిజన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు వీణ మాధురి పాల్గొనడం జరిగినది.

# వెంకటాపురంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ





- భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు
- అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- పాల్గొన్న మట్ట దంపతులు, తుమ్మల యుగంధర్

**సత్తుపల్లి, మార్చి 3 (నినాదం న్యూస్):** వేంసూరు మండలం వెంకటాపురంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భారీ మెజార్టీతో విజయం సాధించినందుకుగాను ఈ కార్యక్రమం నిర్వహించారు. వేంసూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్, కారు ర్యాలీతో ఈ కార్యక్రమం ముందుకు సాగింది. జై తుమల, జై పొంగులేటి, జై మట్టా నినాగాలతో సభా స్థలం హెూరెత్తింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా జలగం వెంగళరావు తీర్చిదిద్దారని అన్నారు. ఎన్నో రోజుల క్రితమే జిల్లా స్థాయిలో ఉండే అన్ని సదుపాయాలను సత్తుపల్లి నియోజకవర్గంలో కల్పించారని, ఆ ఫలాలనే నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. దూర దృష్టితో అడిగిన అడుగుకపోయినా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మొట్టమొదటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందు వరసలో ఉన్నారని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటి ప్రజలు ఎన్నటికీ మర్చిపోమని తెలిపారు. ఎం.పీ పదవితో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారని అన్నారు. నేడు రెవెన్యూ మంత్రిగా శ్రీనివాస్ రెడ్డి ఉండగా పోడు పట్టాలు, ధరణి లోపాలు సరిచేసి అందరికీ న్యాయం చేస్తారని అన్నారు. వెంకటపురం గ్రామాన్ని రాబోయే కాలంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, ఎం.పీ, సర్పంచ్, ఎం.పీ.టీ.సీ లకు జరిగే అన్ని ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పైనుంచి వచ్చే నిధులు ఖర్చు పెట్టడానికి ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. మన జిల్లాకి ముగ్గురు మంత్రుల ఉన్నారని, వారి నుంచి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తామని, మన ఎమ్మెల్యే రాగమయి సింగరేణి అధికారులను సమన్వయం చేయటంతో సింగరేణి సంస్థ యాజమాన్యం బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనను సొంత ఇంటి మనిషిలా భావించి గెలిపించాలని వారి రుణం అభివృద్ధి కార్యక్రమాలు చేసి తీర్చుకుం టానని తెలిపారు. డబ్బు శాశ్వతం కాదని, డబ్బు కావలంటే డాక్టర్ గా చాలా సంపాదించవచ్చని, మట్టా కుటుంబం ఏనాడూ అలా చేయలేదని ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతోనే ఉన్నారని, రాజకీయాలలో చాలా మందికి సేవ చేయవచ్చనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లభిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు త్వరలోనే మంజూరు అవుతాయని, నిరుపేదలకు పథకాలు అందిస్తామని అన్నారు. రాబోయే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. వెంకటాపురం గ్రామానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు.

**తుమ్మల యుగంధర్..**

తుమ్మల అంటే అభివృద్ధిని ఏనాడు రాజకీయాలలో గెలుపు ఓటములు గురించి ఆలోచించకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ పోవటమే తుమ్మలకు తెలుసని వారి తనయుడు యువ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ విజయోత్సవ సభలో యుగందర్ ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల వేంసూరు మండలానికి ఎన్టీఆర్ కెనాల్ ద్వారా 33 చెరువులకు నీరు అందించాలనే ఉద్దేశంతో వరద కాలువను నిర్మించారని, బేతుపల్లి చెరువు అలుగు ఎప్పుడు ప్రవహించినా వరద కాలవకు నీళ్లు వెళ్తున్నాయా లేదా అని రాత్రి 12 గంటలైనా అధికారులతో మాట్లాడుతూ ఉండేవారని తెలిపారు. అదే ఉద్దేశంతో నేడు సీతారామ ప్రాజెక్టు ద్వారా వేంసూరు మండలానికి గోదావరి జలాలు వచ్చేంతవరకు నిద్రపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్లి జగన్మోహన్రావు చంద్రశేఖర్ రెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు మట్ట అభిమానులు తుమ్మల అభిమానులు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికై అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ బిపి గౌతమ్



**ఖమ్మం ఫిబ్రవరి3, (నినాధం న్యూస్):** పోలీయో రహిత సమాజానికై పుట్టిన బిడ్డ మొద లుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కేంద్రంనందు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోలో కార్యక్రమంలో భాగంగా 0-5 ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో తగిన ఏర్పాట్లు చేసినట్లు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు పంపిణికై జిల్లా వ్యాప్తంగా 1.30 లక్షల మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని, వారందరికీ పోలియో చుక్కలు అందించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ, మున్సిపాలిటీ ఇతర శాఖల సిబ్బందిని సమకూర్చడం జరిగిందని, రెండు రోజుల పాటు (సోమవారం, మంగళవారం) సిబ్బంది ఇంటింటికీ తిరిగి, ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోనివారు ఉంటే గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 3రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యారోగ్యశాఖతో పాటు ఐసీడీఎస్, విద్య, పురపాలక, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల, డాక్టర్ లక్ష్మి లోహిత, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మం వారిచే జారీచేయనైనది.

# పట్టుదలతో చదివి.. ప్రభుత్వ ఉద్యోగం సాధించి..



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 3( నినాదం న్యూస్):** పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు సూర్యాపేట పట్టణానికి చెందిన పగిడోజు చంద్రకళ. తుంగతుర్తిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఔట్సోర్సింగ్ అధ్యాపకురాలిగా పనిచేస్తూనే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువ డించిన గురుకుల ఫలితాలలో టిజిటి ఉద్యోగాన్ని సాధించారు. తన భర్త పగిడోజు వెంకటరమణ ప్రైవేటు కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తారని తాను అందించిన ప్రోత్సాహం మెలకువలతోఈ ఉద్యోగం సాధించానని తెలిపారు .ఒకవైపు గృహిణిగా బాధ్యతను పోషిస్తూ ఉద్యోగం సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు... పల్స్ పోలియో



**ఆళ్లపల్లి మార్చి 3 నినాదం న్యూస్:** పోలియో రహిత సమాజం కోసం పోలియో చుక్కలు తప్పకుండా ఐదేళ్ల లోపు చిన్నారులకు వేయించాలని ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, జడ్పిటిసి హనుమంత్, ప్రభుత్వ వైద్యులు రేవంత్, సంఘమిత్ర, సూచించారు పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మర్కోడులోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలోని ఐదేళ్ల లోపు చిన్నారులకు మంజుభార్గవి, హనుమంత్ పోలియోచుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియోచుక్కలు వేయించాలని కోరారు రెండు చుక్కలు నిండు జీవితానికి వెలిగిస్తుందని రెండు చుక్కలు వేయించి పోలియోపై విజయం సాధించాలని అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రతి సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కలు పంపిని కార్యక్రమాన్ని చేపడుతున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. గ్రామాలలోని ప్రతిఒక్కరు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి ఎవరికి వారు తమ పిల్లలను సమీపంలోని కేంద్రాలకు తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు మండలంలోని పసిపిల్లల తల్లిదండ్రులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనూష, ఆర్ఐ రామయ్య, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, సూపర్వైజర్ రమేష్ బాబు, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, రమాదేవి, లక్ష్మి, ఏఎన్ఎం సావిత్రి, ఆశ వర్కర్లు కావేరి, చంద్రకళ, సీత, సుగుణ, రేవతి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.త

# సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు యేపూరి కృష్ణారావుకు సిపిఎం ఘన నివాళి



**ఖమ్మం, మార్చి 3, ( నినాదం న్యూస్):** ఇటీవల మరణించిన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం, రంగాపురంకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ ఏపూరి కృష్ణారావు సంస్మరణ సభ ఆదివారం ఖమ్మం గొరిల్లా పార్క్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సంస్మరణ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు పాల్గొని ఆయనను స్మరించుకుంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, బండారు రమేష్, ఆర్.ప్రకాష్, పి.రమ్య, తాళ్ళపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శులు రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, కె.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కత్తుల అమరావతి, కె.దేవేంద్ర, వై.శ్రీనివాసరావు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, పగడాల నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి, ప్రముఖ అడ్వకేట్ కొల్లి సత్యనారాయణ తదితరులు కృష్ణారావుకు నివాళులర్పించారు.

# 5 సం.లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం న్యూస్):** ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయించి, పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నేరేడ్ మెట్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పోలియో చుక్కలువేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో టీకా ను తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కపూర్, డాక్టర్ రాజమల్లు, బిఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రకాష్, శివ,రమేష్,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో వెంకట్ రెడ్డి?



**పరకాల మార్చి 3 (నినాదం న్యూస్) :** పరకాల మండలం నాగారం గ్రామ ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ నేత చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా గ్రామ ప్రథమ పౌరులను నా కృషి బలంతో కొన్ని పర్యాలుగా గెలిపించుకోవడం జరుగుచున్నదని. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అంటేనే నా గుండె లాంటిది అని అన్నారు.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి నాకు పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా అవకా శం కల్పిస్తే పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్నదాత లకు అండగా ఉంటూ వారి కోసం అహర్నిశలు కృషి చేస్తాన న్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడా తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కారేపల్లి మండల మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**మున్నూరు కాపు ఐక్యతను చాటాలి : పగడాల మంజుల**



**కారేపల్లి, మార్చి 3 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల ము న్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకు న్నారు. మండల కేంద్రంలో పగడాల మంజుల నివాస గృహంలో సంఘం నాయకులు సమావేశమయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాకాటి సురేష్, గణితి రామారావు, ఇప్ప సత్యం, పగడాల నాగేశ్వరరావు, ఉంగరాల సుధాకర్, హనుమకొండ రమేష్, నూకల శ్రీధర్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం సభ్యులు ఐక్యమత్తంగా ఉండి తమ ఐక్యతను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడప పుల్లారావు, తేళ్ళ శ్రీనివాసరావు, నరసింహారావు, నాగయ్య, కంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రూ.20 లక్షల వ్యయంతో సేవరేజ్ పనులు



**మల్కాజిగిరి, మార్చి 3(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ వెస్ట్ శ్రీకృష్ణ నగర్ లో దాదాపు 20 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న సేవరేజ్ పనులను ఆదివారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివజన్ను దశల వారిగా అభివృద్ధి చేస్తూ, తగిన మౌలిక సదుపాయాల కల్ప నకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కాలనీ వాసులు రామకృష్ణ, రాము, శ్రీనివాస్,శశికాంత్, రవీందర్ రెడ్డ్, నర్సింగ్ రావు, రవి, మురళి గౌడ్,నందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మున్సిపాలిటీ చైర్ పర్సన్



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 03 (నినాదం న్యూస్):** వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

- కారేపల్లి మండలంలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం
- సిసి రోడ్లు ప్రారంభోత్సవం
- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ప్రభుత్వం
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




**కారేపల్లి, మార్చి 3 (నినాదం న్యూస్):** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమలో పాల్గొన్నందుకు విచ్చేసిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎర్రబోడు, మాణిక్యారం, తవిసి బోడు, గేటు రేలకాలపల్లి గ్రామాలలో 15 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాలలో పార్టీ శ్రేణులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, త్వరలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల వద్దకు తీసుకు వచ్చేందుకు పూర్తిస్థాయిలో ప్రణాళికను రూపొందించిందని అన్నారు. వేసవి కాల దృశ్య గ్రామాల్లో మంచి నీటి కొరత ఎక్కడ ఉండొద్దని అధికారులను సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్యాయంతో పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రా%శీ%మ్మూర్తి నాయక్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్ (టోనీ), సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరలాల్ నాయక్, మహిళా నాయకురాలు తోటకూరి శోభారాణి, నాయకులు దేవలా నాయక్,మేదరి రాజా, కురుసం సత్యనారాయణ, అడపా పుల్లారావు, దగడ్ సాయి రవి ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తకు రూ.10 వేలు ఆర్థిక సాయం

**ఖమ్మం మార్చి3( నినాదం న్యూస్ ):** అనారోగ్యంతో బాధపడుతున్న టిఆర్ఎస్ కార్యకర్తకు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు ఆర్థిక సాయం అందించారు. ఆదివారంఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం జీకే బంజర గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మాలోత్ బిచ్చ అనారోగ్యంతో బాధపడుతున్నాడని విషయం తెలుసుకొని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు వారి కుటుంబానికి 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించినాడు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బానోతు శ్రీను, బోడ హటియా, బానోతు బాలాజీ, మాలోతు డేవిడ్, బానోతు శ్రీను, బానొతు భావ్ సింగ్, వేముల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు...

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో సూర్యనారాయణ...
- తప్పనిసరిగా 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి..





**కోదాడ, మార్చి3 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని, ఆర్డీఓ సూర్యనారాయణ,మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మీ దగ్గరలో ఉన్న పోలియో కేంద్రానికి వెళ్లి ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఇది మీ బిడ్డ యొక్క భవిష్యత్ పై ఆధారపడి ఉంటుందని అన్నారు.పోలియో చుక్కలు వేయించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పిల్లలకు వేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆర్డీవో సిసి విక్రమ్ ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్...**

కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కోదాడ ఎంపీపీ మల్లెల రాణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీ దగ్గరలో ఉన్న పోలియో కేంద్రానికి వెళ్లి ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఇది మీ బిడ్డ యొక్క అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ జడ్పిటిసి మందలపు కృష్ణ కుమారి , పిఎసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం, డాక్టర్ ధర్మ తేజ, హెచ్ ఈ ఓ సాంబశివ, ఏఎన్ఎమ్ రూపా రాణి, ఆశ వర్కర్ రోజా నమ్మ, కవిత తిరుమలమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**అనంతగిరిలో...**

అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారికి పోలియో చుక్కలు వేసారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గ్రామాలలోని ప్రజలకు పోలియే చుక్కలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్, వైద్యాధికారులు, లక్ష్మీ ప్రసన్న, రంజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి: ఎమ్మెల్యే రేవూరి



**పరకాల మార్చి 3 (నినాదం న్యూస్) :** తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల పట్టణ, పరకాల, నడికుడ, ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ ఓట్ల కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త గ్రామ వార్డు బూతు స్థాయిలో కష్టపడి పని చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న నాయకుల కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని, బిఆర్ యస్, బిజెపి పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారని నిజాయితీగల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొవాలని నాయకులు ఎటువంటి బేశ జాలకు పోకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ స్వర్ణలత మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి బుర్ర దేవేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు కోయ్యడ శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03(నినాదం న్యూస్)** 0-5 వయసుగల చిన్నారులందరికీ వార్డు ప్రజలు పోలియో చుక్కలు వేయించాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు కోరారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు . ఆనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పోలియోను పూర్తిగా నిర్మూలించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్)** పోలియోను పూర్తిస్థాయిలో నివారించాలంటే చిన్నారులకు తప్పకుంట పోలియో చుక్కలు వేయించాలని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు . వార్డు ప్రజలు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వార్డులో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**- మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్.**



**మిర్యాలగూడ, మార్చి 3(నినాదం న్యూస్):** నిండు జీవితానికి రెండు చుక్కలు. పల్స్ పోలియో చుక్కలు వేయించండి. అంగవైకల్యం రాకుండా రక్షించండి అని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు.భార్గవ్ అన్నారు. ఆదివారం స్థానిక 45వ వార్డ్ ముత్యాలమ్మ గుడి వద్ద పోలియో సెంటర్లో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యా ధికారి కేసా రవి ,బంగారు గడ్డ యూపీహెచ్‌సీ డాక్టర్ సుచరిత, కోంక శ్రీనివాస్, కోంక వెంకన్న, లింగంపల్లి మట్ట య్య, ఆశా వర్కర్ నాగలక్ష్మీ, కోల మహేష్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక 45వ వార్డ్‌లి లిముత్యాలమ్మ గుడి వద్ద గల పోలియో సెంటర్లో ప్రారంభచిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తిరునగరు.ఈ కార్యక్రమంలో D DMHO కేసా రవి,బంగారు గడ్డ UPHC DR సుచేరిత, కోంక శ్రీనివాస్ కోంక వెంకన్న లింగంపల్లి మట్టయ్య ఆశా వర్కర్ నాగలక్ష్మీ కోల మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 3 ( నినాదం న్యూస్)** భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యార్థులు కష్టపడి చదవాలని ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా ఐపిఎస్ తెలిపారు .ఆదివారం సూర్యాపేట పట్టణం లోని జయ స్కూల్ నందు నిర్వహించిన సృష్టి సైన్స్ ఎగ్జిబిషన్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటలో నూతన ఒరవడి సృష్టించి పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించే విధంగా జయ పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన వివిధ నమూనాలు అందరిని ఆకర్షించాయి .ముఖ్యంగా అయోధ్య రామాలయ మందిరం ,ఇస్రో రాకెట్ తయారీ, యాదగిరిగుట్ట



దేవాలయం, ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్, డైరెక్టర్ బింగి జ్యోతి ,పద్మ, లక్ష్మయ్య, ఆఫీసర్ జనార్దన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతం అయిన పల్స్ పోలియో

**కేసముద్రంలో ప్రారంభించిన ఎంపీపీ చంద్రమోహన్**



**కేసముద్రం, మార్చి 3 (నినాదం న్యూస్):** నేషనల్ ఇమ్యూనైజేషన్ డే'ను పురస్కరించుకుని నేడు దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.. హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు.. పలు ప్రాంతాలలో పోలియో డ్రాప్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి 5సం॥ లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈరోజు ఉదయం 8 గంటలకు ఎంపీపీ చంద్రమోహన్ కేసముద్రంలో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పోలియో డ్రాప్స్ వేశారు.పోలియో ఇమ్యునైజేషన్ డ్రైవ్ కోసం ప్రభుత్వం కావల సిన సన్నాహాలు చేసింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ పోలియో నిర్మూలన చొరవను అనుసరించి 1995 సంవత్సరం లో 100% కవరేజీని లక్ష్యంగా చేసుకుని యూనివర్సల్ ఇమ్యు నైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా భారతదేశంలో కూడా పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని. జనవరి, 2024 నాటికి, భారతదేశం పోలియో రహిత 13 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ పేర్కొన్నారు.

## ఉప్పరపల్లిలో కాంగ్రెస్ ముఖ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మరళి నాయక్

**కేసముద్రం మార్చి 3 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే మురళి నాయక్ గెలుపు కొరకు కష్టపడిన ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.అనంతరం ఉప్పరపల్లిలో పర్యటించి సమస్యలను అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటానని ఎమ్మెల్యే గ్రామ ప్రజలందరి ముందు మాటిచ్చాడు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు వచ్చాయి టిఆర్ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించ లేదని మళ్లీ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినందుకు చాలా ఆనం దంగా ఉంది గ్రామంలో నిరుపేదలు ఎంతో మంది ఉన్నారు. వారందరికీ ఇల్లు నిర్మించాలని గ్రామ ప్రజలందరూ ఎమ్మెల్యే కి విన్నపించుకున్నారు..కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,బండారు దయాకర్,రయపురం



సాంబయ్య, పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డీ, టౌన్ అధ్యక్షుడు రావుల మురళీ,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, మేట్టు రవిందర్, అరిగే విజేందర్,అడప రమేష్, పబ్బతి సరాగం,పరిపూర్ణ చారి, రమేష్ తారల సుధాకర్, వసంత్ రావు, పాలేపక నాగరాజు, బడవత్ సుమన్, ఏలెందర్,నరేశ్, పరకల కుమార్, వీరన్న, యాకూబ్, బట్టు మధు, పలుస రాకేష్, తండా వెంకన్న, రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**కోదాడ టౌన్, మార్చి 3( నినాదం న్యూస్):** పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీలరమేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలన్నారు. పోలియో రహిత లక్ష్యం సాధించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైస రమేష్, మున్సిపల్ మేనేజర్ రాబిన్, శానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి,హెచ్ ఇ ఓ సురేంద్ర,డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శైలజ, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఆశా వర్కర్లు, మున్సిపల్ ఆర్‌పిలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం ఎమ్మెల్యే రేవూరి...



**పరకాల మార్చి 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పోలియో రహిత సమాజాన్ని నిర్మించేం దుకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ప్రతిఒక్కరూ ప్రభు త్వానికి సహకరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పోలియో రైతు సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అయిదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పల్స్ పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని ఏ ఒక్క ఇంటినీ విస్మరించకుండా వైద్యబృందాలు తమకు అప్పగించిన గ్రామాలు, వార్డులలో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కల మందు వేయని చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జయ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**కోదాడ, మార్చి 3(నినాదం న్యూస్):** కోదాడలోని జయ ఉన్నత పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల విధ్యాదికారి సలీమ్ షరీఫ్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు జయసృష్టి లాంటి కార్యక్రమా లలో పాల్గొనడం వలన వారికి శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత, అంతర్గతంగా వున్న నైపుణ్యాలు బయటికి ప్రదర్శిస్తారని, అన్నారు.జాతీయ సంస్థలలో జయ విద్యార్థుల ప్రవేశం పొందడం పట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ ప్రదర్శనలో 450 నమూనాలు ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతిని తెలియ పరుస్తూ బోనాలు, పోతురాజు వేషం, బతుకమ్మ, చంద్రయాన్, పీరియాడిక్ టేబుల్ 3D నమూనా, బయాలజీ వర్కింగ్ మోడల్స్, సౌరశక్తితో పని చేసే ప్రాజెక్టులు, రసాయన శాస్త్రం ప్రయోగాలు, మెడికల్ క్యాంపు తల్లిదండ్రులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. డెవిల్ హౌజ్, స్పేస్ రూమ్ ఆశ్చర్యచకితు లను చేసింది. జయ సృష్టి ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా కొత్తకొత్త ఆలోచనలకు రూపం కల్పిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం...

**ఉచిత విద్యుత్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి...**



**పరకాల మార్చి 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ లల్లో భాగంగా ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరి గింది. దానిలో భాగంగా ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో పరకాల శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రారంభిం చారు. లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి పలు కుటుంబాలను ఉచిత విద్యుత్‌పై జీరో బిల్లుపై అడిగి తెలుసుకున్నారు చాలా సంతోష కరంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వారు అన్నారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే లబ్ధి చేకూరుతుందని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని వారు అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ , కౌన్సిలర్ పంచగిరి జయమ్మ కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- గంగమ్మ తల్లి కాళికామాత అనుగ్రహం ప్రజలపై ఉండాలి
- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,మార్చి 3(నినాదం న్యూస్):** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండలం అమీనాబాద్‌లో శ్రీగంగమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. శ్రీగంగమ్మ తల్లి కృపతో ప్రజలం దరూ సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, చిత్తలూరి సుధాకర్, రామయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, గోపి, వీరబాబు, రాము, మాజీ అధ్యక్షులు రామారావు, హనుమంతరావు, గోపి,తదితరులు పాల్గొన్నారు.





**కాళికా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం**

అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో శ్రీ కాళికా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొమరగిరి గోపాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టుముక్కల వీరారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు అందరూ సహకరించాలి

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** నగరంలోని దుబ్బ 16 వ డివిజన్లోని యూపీహెచ్ సీలో పల్స్ చిన్నారులకు చుక్కల మందు వేసి పోలియో కార్యక్రమాన్నినిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ , డీఎంహెచ్ వో సుదర్శనం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రపంచం వ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలందరు భయపడేవారు అని అన్నారు. మార్చ్ 3,4,5 తేదీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కావున 0-5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలన ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని పోలియో రహిత భారత్ నిర్మాణానికి ప్రజలందరు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,స్థానిక కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, మమతా ప్రభాకర్,మండల అధ్యక్షులు గడ్డం రాజు, బీజేపీ నాయకులు రంజిత్, దీపక్,నాయకులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు జహంగీర్ జన్మదిన వేడుకలు






**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 03(నినాదం న్యూస్):** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టైలర్ జహంగీర్ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు టైలర్ జహంగీర్ కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కేకును కట్ చేయించి టైలర్ జహంగీర్ కి కేక్ ను తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్, ఖాజా పాషా, తోఫిక్, మహమూద్, ఇబ్రహీం, ఇంతియాజ్, ఫెరోజ్ ,జాబేర్ తదితరులు ఉన్నారు .

## పుట్టిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించుకోవాలి




**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 03(నినాదం న్యూస్) :**
పుట్టిన ప్రతి బిడ్డకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగావేయించుకోవాలని టి పి సి సి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధ్యారపోగు వెంకటేష్ అన్నారు వనపర్తి పట్టణంలో 21వ వార్డులో కర్రెమ్మ గుడి దగ్గర ఉన్న కమిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రం లో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని వార్డులో ఉండే ప్రజలకు తెలియజేశారు నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోపై విజయం సాధిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. కార్యక్రమంలో 21వ వార్డుకు చెందిన ఆపోగు సూరి, ఆశా వర్కర్ నిర్మల అంగన్వాడి టీచర్ డి లక్ష్మీ ఆశ వర్కర్ డి భాగ్య ఏఎన్ఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వరాల దేవుడు ఆది వరాహ స్వామి

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**రామగిరి మార్చి 03 (నినాదం న్యూస్):**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆది వరహాస్వామి వరాల దేవుడు ఆది వరహాస్వామి అని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మంథని ఆర్డిఓ కార్యాలయపు డి ఏ ఓ తూము రవీందర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మరియు ఆర్డిఓ కార్యాలయం డి ఏ ఓ తూము రవీందర్ కుటుంబ సభ్యులచే ఆదివారహ స్వామి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకం చేశారు. అలాగే వేద పండితులు వారికి ఆహ్వానించి అభిషేకం చేసి కంకణం కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమాన్పూర్ మండల కేంద్రంలోని ఆదివారహస్వామి మహిమగల స్వామి అని కోరికలు తీర్చే స్వామి అని వారు పేర్కొన్నారు. వారి వెంట డిప్యూటీ తహసిల్దార్ సుధా డి కోటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు ఉమాదేవి, వంశీకృష్ణ , అమూల్య లక్ష్మి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో స్వీయ ఆత్మరక్షణపై శిక్షణ






**-ఏకకాలంలో పాల్గొన్న 11 వేల మంది విద్యార్థినులు, యువతులు**

**-లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర, నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు వేలాదిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం రికార్డు సృష్టించింది. ఏక కాలంలో 11 వేల మంది వరకు శిక్షణలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో చోటు దక్కించుకున్నారు. విజయవంతంగా కొనసాగిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు, శిక్షణ తరగతులు ముగిసిన మీదట అవార్డును ప్రకటిస్తూ జిల్లా జడ్జి సునీతా కుంచాలకు మెడల్ బహూకరించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖల తోడ్పాటుతో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలకు చెందిన హైస్కూల్ బాలికలు, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు న్యాయ, అటవీ, వైద్యారోగ్య, పోలీస్ తదితర శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు సైతం పాల్గొన్నారు. దీంతో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వేలాదిమందితో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, జిల్లా జడ్జి సునీతా కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఉదయం 8.00 నుండి 10.00 గంటల వరకు జరిగిన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. తైక్వాండో కోచ్ మనోజ్ పర్యవేక్షణలో విద్యార్థినులు, యువతులు ఎంతో అలవోకగా స్వీయ రక్షణ టెక్నిక్ లను ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటి సామాజిక పరిస్థితుల్లో బాలికలు, మహిళలందరూ స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉద్బోధించారు. శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని సూచించారు. ఇండియా లెవెల్ లోనే కాకుండా ఆసియా స్థాయిలో రికార్డు నెలకొల్పేలా బాలికలు, మహిళలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అందరి కృషి, అంకితభావంతోనే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. శిక్షణలో ఉత్సాహవంతంగా పాల్గొన్న బాలికలందరు మునుముందు కూడా స్వీయ రక్షణను కొనసాగించే దిశగా కృషి చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డును శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు, యువతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. మీ అందరి పట్టుదల, కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించాలనే సదాశయంతో గత జనవరి 27 వ తేదీన మొదటగా 700 మంది బాలికలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇప్పటివరకు 14 వేల మందికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. తాజాగా నిర్వహించిన కార్యక్రమానికి కూడా తమ అంచనాలకు మించి విద్యార్థినులు, వివిధ శాఖల ఉద్యోగినులు హాజరై లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తోడ్పాటును అందించిన జిల్లా యంత్రాంగం, పోలీస్, తదితర శాఖల అధికారులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకున్న వారు ఒక్కొక్కరు కనీసం మరో పది మందికి వాటిని నేర్పాలని, తద్వారా లక్ష మందికి పైగా స్వీయ రక్షణ శిక్షణ పొందినట్లు అవుతుందన్నారు. శిక్షణను నిలిపివేయకుండా మునుముందు కూడా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల విద్యార్థినులు, ఉద్యోగినులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డివిజన్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఆర్ఎఎఫ్ బలగాలు

**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
ఫెమిలైజేషన్ ఎక్ససైజ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఆదివారం రోజున హుజురాబాద్, జమ్మికుంట లలో గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జమ్మికుంటకు వచ్చిన ప్రత్యేక బలగాలకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి జమ్మికుంట హుజరాబాద్ సిఐలు ఘన స్వాగతం పలికి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఫ్లాగ్ మార్చినందు ఆర్ ఏ ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు వినియోగించనున్నామని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ ఆర్ ఏ ఎఫ్ రోషన్ లలితగోప్ నారాయణ్ (ఆర్ . ఏ. ఎఫ్), సురేష్ ( ఆర్.ఐ. అడ్మిన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాములకు పండ్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు



**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 03(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పోతుగుట్టకు చెందిన రవికుమార్ (టీచర్) శ్రీశైలంకు పాదయాత్ర చేస్తున్న శివస్వామి లకు పండ్ల పంపిణీ చేశారు .ఆదివారము భూత్పూర్ మండల కేంద్రము లోని శివాలయం దగ్గర పాదయాత్ర చేస్తున్న శివస్వాములకు పండ్లు వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, సంజీవ రెడ్డి, తిరుపతయ్య, రవినాయక్, గోపాల్ నాయక్, బాల్ రెడ్డి, శంకర్ నాయక్, భద్రు నాయక్ తెలంగాణ యాదగిరి తదితరులు మిత్రులు సహచరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మేయర్, ఎమ్మెల్యేకి హెచ్చరిక

**మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు**

**కరీంనగర్, మార్చి 3(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ నగరంలో చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా అని తగ్గించడం జరిగిందని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలో భాగమేనని ఆరోపించారు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. నగరంలో ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి కూడల శిరీష్ లతో కలిసి ఏర్పాటు,చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, కరీంనగర్ నగర మేయర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వార్థపూరితంగా ఆలోచిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నగరంలో తాగునీటి సరఫరాని చాలా ప్రాంతాల్లో తగ్గించడం అలాగే స్మార్ట్ సిటీ పనుల్లో చెడిపోయినటువంటి నీటి సరఫరా పైపులని బాగు చేయకపోవడం దీని ద్వారా తాగునీరులో పారిశుద్ధ్య మురుగునీరు కలవడం వీటన్నింటిని బూచిగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. అలాగే ఎంపీగా ఉన్నటువంటి బండి సంజయ్ ఏ రోజు కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా నగర ప్రజల సమస్యలను ఏ రోజు కూడా పట్టించుకోకుండా, వాటిపై పర్యవేక్షణ చేయకుండా తన సోమరితత్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాడని, ఆయనని ఏమాత్రం కరీంనగర్ ప్రజలు నాయకునిగా ఎన్నుకోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఈ బిజెపి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు సరఫరాని ప్రతిరోజు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని అలాగే ముట్టడి,కార్యక్రమాలని చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తించి కరీంనగర్ నగర ప్రజల అందరికీ సమానమైన అభివృద్ధిని అందించాలని హితవు పలికారు.



## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



**వెల్గటూర్,మార్చి 3(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.చర్లపల్లి గ్రామంలో ఎంపీపీ కుణమల్ల లక్ష్మి,వెల్గటూర్ లో జెడ్పిటిసి సుధారాణి,డిప్యూటీ డిఎం హెచ్ వో శ్రీనివాస్ లు ప్రారంభించారు.అప్పుడే పుట్టిన పిల్లల దగ్గరి నుండి అయిదు సంవత్సరాల వయసు వరకు గల పిల్లలకు పోలియో టీకాలు ఖచ్చితంగా వేయించాలని తల్లిదండ్రులకు వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు.అన్ని గ్రామాల్లో పోలియో కార్యక్రమాలు చేపడుతున్నామని,విధిగా పిల్లలకు టీకాలు వేయించాలని కోరారు.కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ లవ కుమార్,డాక్టర్ శ్రావణ్,ఎం ఎల్ హెచ్ పి రక్షిత,సిబ్బంది రజిత,రాజేశ్వరి,పద్మ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**-ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి**

**పెద్దపల్లి, మార్చి 03 (నినాదం న్యూస్):**
ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామం లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ స్రవంతి మోహన్ రావు ప్రారంభించారు.ఆదివారం మండల%శీ% లోని సుల్తాన్ పూర్ ప్రాథమిక వైద్యశాల,గ్రామ పంచాయతీ ప్రాంగణం లో, పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ వరకు అప్పుడే పుట్టిన పిల్లలనుండి నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ప్రతి గ్రామంలో పోలియో చుక్కలు వేయించేలా పిల్లల తల్లిదండ్రులకు తెలియచేసేలా ఆశా వర్కర్లు కృషి చేయాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారిని నిస్సి క్రిస్టియానా, ఏఎన్ఎంలు ఆశా లు హెల్త్ సూపర్వైజర్ , పిల్లల తల్లిదండ్రులు ప్రజలు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్స్ వాహన తనిఖీలు




**కరీంనగర్, మార్చి 3(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడు తూ ఆదివారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. ఈ డ్రైవ్ లో వాహనంలో పేషెంట్స్ లేనప్పటికి సైరన్ వాడుతూ, రోడ్లపై తిరుగుతున్న అంబులెన్సులపై దృష్టి పెట్టామన్నారు. అవి వాడే వాహనాలను గుర్తించి పట్టుకున్నామన్నారు. ఇతర వాహనదారులు మరియు రోడ్డు వినియోగదారుల దృష్ట్యా అంబులెన్సు వాహన యజమానులు డ్రైవర్లు రోగులను తరలించే సమయంలో మాత్రమే ఎమర్జెన్సీ సైరన్ వాడాలని, వాహనంలో రోగులు లేని సమయంలో సైరన్ వాడుతూ ఇతర రోడ్డు వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తూ పట్టుబడితే ట్రాఫిక్ నియమాల ప్రకారం చర్యలు చేపడాడతామన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని తయారు చేద్దాం

**-ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి**

**గోదావరిఖని మార్చి 03 (నినాదం న్యూస్):** పెద్దంపేట్ గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి, ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇప్పించి పోలియో రహిత సమాజం తయారు చేద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, విజయ గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన పిఎంకె ఫౌండేషన్



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కనవేన కొమురయ్య గుడ్ల దుర్గయ్య తీగల కొమురయ్య మృతి చెందాగా విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున క్వింటాల్ యాభై కిలోల బియ్యాన్ని మృతుల కుటుంబాలకు పంపిణీ చేశారు దీంతో పాటుగా నిత్యావసరాల లో భాగంగా ఆరు కిలోల నూనె ప్యాకెట్లను మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాలకు మరిన్ని సామాజిక సేవలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పల్లె రవి గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ గిరవేన రాజయ్య యాదవ్ తాటిగంటి వీరస్వామి తాటిగంటి ఐలయ్య కడవేరుగు సంపత్ గిరవేన బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

**-47వ డివిజన్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ షర్ఫుద్దీన్**



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):**
ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా అందరం కలిసి పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని 47వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ శర్ఫుద్దీన్ కోరారు. ఆదివారం నగరంలోని రిషి కాన్వెంట్ స్కూల్ తో పాటు గ్రీన్ లాండ్ స్కూల్లలో ఏర్పాటు చేసిన శిబిరాలలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని శర్ఫుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధిని రూపుమాపేందుకు అందరూ సహకరించాలని, చిన్నారులకు, తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. మూడు రోజులపాటు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పారు. రిషి కాన్వెంట్, గ్రీన్ ల్యాండ్ స్కూల్లో పల్స్ పోలీయో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్యామల, మంజుల, ఆర్పీలు రమాదేవి, ప్రవళిక, మున్సిపల్ జవాన్ ఫసి, సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

## 12న భారీ బహిరంగ సభ

**-గంగుల కమలాకర్ కరీంనగర్ శాసన సభ్యులు**



**కరీంనగర్, మార్చి 3(నినాదం న్యూస్ ):**
భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించింది. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బీఆర్ఎస్ అధినేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల కోసం భాగంగా రోడ్‌షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో ఆయన స్వయంగా పాల్గొనున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 12న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పార్టీ సమావేశాలు పెట్టాలని నేతలకు సూచించారు. బస్సు యాత్రలు చేద్దామని నేతలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

## పల్స్ పోలియో విజయవంతం

**-పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్**




**జగిత్యాల,మార్చ్ 03(నినాదం న్యూస్):**
జగిత్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని గణేష్ నగర్ లను ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పాల్గొని చిన్నారికి పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అని... ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక టీకా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. 0- 5 పిల్లలను గుర్తించి ఎవరు కూడా తప్పిపోకుండా పోలియో చుక్కలు వేయాలన్నారు అంతే కాకుండా మరో రెండు రోజులు ఇంటి ఇంటికి వెళ్లి పిల్లలకు, మొబైల్ ద్వారా వివిధ ప్రాంతాల్లో ఉండే సంచార జీవుల పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది,, అంగన్వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోష్‌తో కొనసాగిన బండి సంజయ్ ప్రజాహిత యాత్ర

**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజాపిత యాత్ర హుజురాబాద్ లో అశేష ప్రజాదరణ మధ్య కొనసాగింది. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంపీ బండి సంజయ్ చేస్తున్న ప్రజాహిత యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తూ ఆయనను నియోజకవర్గ ప్రజలు మంగళహారతులతో పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయతతో ఆహ్వానంపరుకుతూ జేజేలు కొట్టడం జరిగింది. ఆదివారం జరిగిన ప్రజాహిత యాత్రలో ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ, దేశం మొత్తం మోడీ వైపు చూస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రం నుండి అత్యధిక సీట్లు బిజెపి పార్టీ గెలువబోతుందని మీ ఆశీర్వాదంతో నన్ను మరోసారి గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన ప్రజలను కోరారు. దేశంలో ఏర్పడేది బిజెపి ప్రభుత్వమే అని దేశ ప్రజలు ప్రధాని మోడీ లేని ప్రభుత్వాన్ని ఊహించుకోవడం కష్టమని ఆయన అన్నారు. దేశభద్రత ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో నెంబర్ మన స్థానంలో



ఉంచుతున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రధాని మోడీ కరోనా సమయం నుండి పేద కుటుంబాలకు రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలకు వ్యాపారాల కోసం వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నారని మరొకసారి మీరు ఆశీర్వదించి రెండో సారీ ఎంపీగా గెలిపించాలని మీరు గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలను మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల రూపాయల నిధులు కావాలని ఆ నిధులు ఎలా తెస్తారో చెప్పలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని 1000 మందిని పిలిచి పదిమందికి భోజనం పెట్టే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని నమ్మకం లేదని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ ప్రజలు ప్రశాంతతను మర్చిపోవాల్సి వస్తుందని దేశ ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలన్న దేశభద్రత ప్రతిష్టంగా ఉండాలన్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని మీరందరూ కూడా మరొకసారి ఆశీర్వదించి నన్ను ఎంపి గా గెలిపించాలని ఆయన కోరారు. బండి సంజయ్ యాత్రలో అడుగున జనాలు నిరాజనం పడుతూ ఆయనకు మద్దతు తెలుపుతూ ఆయన వెంట కదిలారు.

# చుక్కల మందుకు చక్కటి స్పందన

**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులు 4 రూట్ సూపర్వైజర్ ...1 మొబైల్ టీం (డాక్టర్ ఫర్హాన్ ఉద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మున్సిపల్ పరిధిలోని ఐ రిస్క్ ప్రాంతాలు అయినా ఇటుక బట్టీలు పత్తి మిల్లులు, పౌల్ట్రీ ఫార్మ్) ద్వారా 0-5 లోపు పిల్లలు 5048 మందికి గాను 4795 మంది పిల్లలకు అనగా 95% మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పోలియో చుక్కలు వేసకొనని మిగతా పిల్లలకు 4 మరియు 5 తేదీలలో 80 టీమ్ లతో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని పిల్లలందరూ (0-5) సద్వినియోగం చేసుకోగలరని మనవి. ఈ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఓల్డ్ మున్సిపల్ ఆఫీసులో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది, అలాగే దొడ్డే మమత ప్రసాద్ గారులి పెద్దంపల్లి గ్రామం ప్రైమరీ స్కూల్లో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ పరహానుద్దీన్, హిమబిందు, సంధ్యారాణి, మహొన్నత,సంధ్య, చందన,కార్తీక్, సాజిద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,పంజాల ప్రతాప్ గౌడ్ హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, స్వరూప,అరుణ, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశాలు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**-పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్**

**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులు 4 రూట్ సూపర్వైజర్ ...1 మొబైల్ టీం (డాక్టర్ ఫర్హాన్ ఉద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మున్సిపల్ పరిధిలోని ఐ రిస్క్ ప్రాంతాలు అయినా ఇటుక బట్టీలు పత్తి మిల్లులు, పౌల్ట్రీ ఫార్మ్) ద్వారా 0-5 లోపు పిల్లలు 5048 మందికి గాను 4795 మంది పిల్లలకు అనగా 95% మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పోలియో చుక్కలు వేసకొనని మిగతా పిల్లలకు 4 మరియు 5 తేదీలలో 80 టీమ్ లతో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని పిల్లలందరూ (0-5) సద్వినియోగం చేసుకోగలరని మనవి. ఈ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఓల్డ్ మున్సిపల్ ఆఫీసులో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది, అలాగే దొడ్డే మమత ప్రసాద్ గారులి పెద్దంపల్లి గ్రామం ప్రైమరీ స్కూల్లో పల్స్ పోలియో



కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ పరహానుద్దీన్, హిమబిందు, సంధ్యారాణి, మహొన్నత,సంధ్య, చందన,కార్తీక్, సాజిద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,పంజాల ప్రతాప్ గౌడ్ హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, స్వరూప,అరుణ, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశాలు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చిట్యాల ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండి పై పెట్టడం హర్షణీయం

**కరీంనగర్, మార్చి 3(నినాదం న్యూస్ ):**
తెలంగాణ మహనీయుల విగ్రహాలు ట్యాంక్ బండి పై నెలకొల్పాలని అందులో చిట్యాల ఐలమ్మ విగ్రహం కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించి నందుకు కరీంనగర్ జిల్లా రజక సంఘ తరుపున కృతజ్ఞతలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు ఎన్నో రజక సంఘాలు మరెందరో రజక ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమ కారులు తెలంగాణ ప్రజల ఆకాంక్షల కల, ఐలమ్మ విగ్రహ ట్యాంక్ బడిపైన నెలకొల్పాలని ఈ కలను నీయులు ఏనువల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నిన్న శ్రీపాద రావు జయంతి సంధ్బంగా తెలంగాణ మహనీయుల విగ్రహాలు ఏరుపటు చేయాలని అందులో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహం ప్రస్తావించటం జరిగినది ఈ విగ్రహాలను త్వరలో రాష్ట్ర మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించి



తద్వారా తెలంగాణ మహనీయుల విగ్రహాలు ట్యాంక్ బండి నెలకొల్పడం ప్రక్రియ జరుగుతాది తెలిపినందుకు,ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా రజక సంఘం కార్యనిర్వహణ అధ్యక్షుడు పుసాల శ్రీకాంత్ మాట్లాడుతూ,ఇది కేవలం ఒక రజక కులం కోరుతున్న డిమాండ్ కాదు యావత్ తెలుగు ప్రజానికం తెలంగాణ ఉద్యమ కారులకు, పోరాట యోధులకు దశాబ్దాల ఆత్మగౌరవ కలగా చెప్పవచ్చు తెలంగాణ రాష్ట్ర మహిళా మనుల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ప్రకటించడం కరీంనగర్ జిల్లా రజక సంఘం తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియ పర్చటం అయ్యేనది,ఈ కార్యక్రమంలో కొత్తకొండ శ్రీనివాస్, బూత్కూరి శివకృష్ణ ,పంతగి రవి, జంగలపెల్లి శంకర్, వేదిర వెంకటేష్, చింతల శ్రీనివాస్, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు, అభినందనీయం

**-ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**

**-రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బాక రమేష్**

**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో శనివారం ఏర్పాటు చేసిన శ్రీపాద రావు జయంతి సభలో మాట్లాడుతూ త్వరలో చిట్యాల ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించడం పట్ల రజక సంఘాల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బాక రమేష్ అన్నారు.ఆదివారం రోజున నగరంలోని మంకమ్మ తోటలోని రమేష్ నివాసంలో కరీంనగర్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు కొత్తకొండ రాజయ్య తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దుబ్బాక రమేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కళ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని అనేక ప్రభుత్వాలను కోరడం జరిగిందని కానీ ఏ ఒక ప్రభుత్వం కూడా విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టలేదని, కానీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నికైన అతి తక్కువ సమయంలోనే ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో రాష్ట్రవ్యాప్తంగా రజక జాతి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అదేవిధంగా ఐలమ్మ తెలంగాణ తల్లి రూపంలో చూద్దామని అనడం రజక జాతి గౌరవ కాలమని అన్నారు..రజక సంఘాల



నాయకులతో కలిసి త్వరలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి రజక జాతి ఎదుర్కొంటున్న సమస్యల పైన కూడా చర్చిస్తామని అన్నారు.రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో అనేకసార్లు రజకులను ఎస్సీ జాబితాలో కలపడం కోసం కృషి చేస్తానని పార్లమెంట్లో కూడా మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు.కావున రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగిందని కావున రజకులకు పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలు అందే విధంగా రజక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వానికి మాట్లాడి కృషి చేస్తామని అన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా రజక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి డిమాండ్**



**జమ్మికుంట మార్చి 03(నినాదం న్యూస్):**
ఆదివారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జమ్మికుంట మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ తెలంగాణలో నివసిస్తున్న ఎరుకల కులస్తులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గ ఎరుకల ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎరుకల కులస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు 8 లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పందులను శాస్త్రీయ పద్ధతిలో పెంచే విధంగా ప్రభుత్వమే వారికి శిక్షణ ఇచ్చి స్థలాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా రుణాలు ఇవ్వాలని వారు తెలిపారు .ఎరుకల కుటుంబానికి రూ 5 లక్షల రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశ%శీ% అనంతరం జమ్మికుంట నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా పల్లకొండ సమ్మయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుర్ర ఎల్ల స్వామి మండల ప్రధాన కార్యదర్శిగా పల్లకొండ అశోక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రాజయ్య లోకిని అజయ్ కుర్ర తిరుపతి సహాయ కార్యదర్శిగా పల్లకొండ వీరయ్య ఉండాడి రవి కుర్ర బాపురావు దుగ్యాల రవి వారిని ఏకగ్రీవ ఎన్నిక చేసి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి వారికి నియామక పత్రాలు అందజేశారు. వీరితో పాటు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దొడ్డే ఆంజనేయులు ఐఏఎస్

**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్న నానుడిని నిజం చేస్తూ కన్న తల్లిని ఉన్న ఊరిని గుర్తుపెట్టుకుని తన వారికి ఏ ఆపద వచ్చినా మీకు అండగా నేను ఉన్నానంటూ వారికి తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న జమ్మికుంట ఆణిముత్యం దొడ్డే ఆంజనేయులు ఐఏఎస్. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో



పుట్టి ఇక్కడే చదువుకొని ప్రస్తుతం ఝార?ండ్ రాష్ట్రంలో కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దొడ్డి ఆంజనేయులు తాను చిన్ననాడు చదువుకున్న స్కూల్ అటెండర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి తనవంతు సహాయంగా 25 వేల రూపాయలను పంపించి అతనికి అండగా నిలిచాడు. ఒక ఉన్నతమైన ఉద్యోగంలో ఉండి ఎలాంటి గర్వం లేకుండా తన వాళ్లను గుర్తుంచుకొని అడగకముందే సహాయం చేసే గొప్ప మనసున్న మానవతవాదిగా ఆంజనేయులు పట్టణ ప్రజలు అతను చిన్ననాటి స్నేహితులు అభినందిస్తున్నారు. ఒక జిల్లా కలెక్టర్ హోదాలో ఉండి కూడా ఎలాంటి గర్వం లేకుండా తన వారికి సహాయం చేసే విషయంలో ఎప్పుడు ముందు వరుసలో ఉండే ఆంజనేయులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని అతని సన్నిహితులు కోరుకుంటున్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వంటల పోటీలు

**జమ్మికుంట, మార్చి 3(నినాదం న్యూస్):**
జమ్మికుంట వాసవి మల్లికా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణంలో వంటల పోటీల కార్యక్రమాన్ని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణి



మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా వంటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చి వివిధ రకాల వంటలను వంట చేసే విధానాన్ని తెలిపారు.

# భువి నుంచి దివికి...

అవని

**హైదరాబాద్‌లో ఫ్లయిట్ ఎక్కి, రెండున్నర గంటల తర్వాత వెస్ట్ బెంగాల్‌లోని 'బాగ్ డోగ్రా'లో దిగి.. జీప్‌లో మూడు గంటలు ప్రయాణించాక.. ఇండియా భూటాన్ సరిహద్దు చేరుకున్నాం. రెండుదేశాలను వేరుచేసే విభజన రేఖను చూడటం నాకిదే మొదటిసారి. నేను నిల్చున్న ఆ రెండడుగుల నేలకు.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఒకవైపు ప్రపంచంలోనే అతి తక్కువ జనసాంద్రత కలిగిన ఆకలీ అలజడులూ లేని చిన్నదేశం మరో వైపు ఉన్నాయన్న ఆలోచనే నాలో భావోద్వేగాన్ని కలిగించింది. బోర్డర్ మీదే 'ఆన్-అరైవల్ వీసా' తీసుకుని, ఎదురుగుండా ఉన్న పక్క దేశపు హొటల్‌కు చేరుకున్నాం. అక్కడే భోజనం చేసి నిద్రపోయాం.**



**థింపూ యాత్ర...** ఉదయాన్నే మా బస్ డ్రైవర్ 'సంగీ వాంగీ', టూర్ గైడ్ 'నోర్బూ' మమ్మల్ని 'కుజూ జంపోలా' (గుడ్ మార్నింగ్) అని పలకరించాక.. అందరం మినీ బస్‌లో భూటాన్ రాజధాని థింపూ బయల్దేరాం. మామూలుగా బోర్డర్ నుంచి థింపూ వెళ్లడానికి అయిదు గంటలు చాలు. కానీ, ముందు రోజు వర్షానికి కొండరాళ్లు దొర్లడంతో మా ప్రయాణం మందకొడిగా సాగింది. కనుచూపుమేరా దూది పింజల్లా మేఘాలు. నిటారుగా ఆకాశాన్నంటుతున్న పొడవైన చెట్లు. నల్లటి పాము మెలికల్లాంటి తారురోడ్డు. ప్రయాణం నయన ప్రియం అయినపుడు.. కాళ్లు మాత్రం కుదురుగా ఉంటాయా! అరవైలలో ఉన్నవాళ్లు కూడా ఇరవైలలోకి దూకేశారు. పాటలు, డ్యాన్సులు, నవ్వులు, కేరింతలు. వాంగ్ వేసిన సడన్ బ్రేక్‌తో ఈలోకంలోకి వచ్చిపడ్డాం. 'ఏంటా!?' అని దిగి చూస్తే.. రోడ్డుకు అడ్డంగా పెద్దపెద్ద బండరాళ్లు. రోడ్డు 'సాఫ్' చేయడానికి చాలా టైమ్ పడుతుందన్నారు. రూటు మార్చి, బస్సు థింపూ చేరేసరికి ఇంకో రెండుగంటలు ఎక్కువ పట్టింది. అలా మొదటిరోజు మొత్తం ఒక 'రోడ్ ట్రిప్'లా ముగిసిపోయింది.

**చలో డోర్ డెన్మా...** రెండోరోజు ఉదయమే థింపూకి దక్షిణం వైపు ఉన్న బుద్ధుడి విగ్రహం 'డోర్ డెన్మా' చేరుకున్నాం. 169 అడుగుల ఎత్తుతో బంగారు పూతతో ఉన్న భారీ కంచు విగ్రహం అది. మేఘావృతమైన ఎత్తయిన కొండల మధ్య నీరెండ తాకిడికి పసిడికాంతులతో మెరిసిపోతున్న బుద్ధుణ్ని చూడటానికి రెండు కళ్లూ చాలలేదు. పాలనురగలాంటి మేఘాలు బుద్ధుణ్ని ఆలింగనం చేసుకోవడానికి చేతులు చాపుతున్నాయా? లేక ఆ బుద్ధుడే మేఘాల్లోకి చొచ్చుకుపోతున్నాడా!? అన్నట్టున్న ఆ తథాగతుడి రూపాన్ని చూసి తరించడమే తప్ప.. వర్ణించనలవి కాదు. అసంకల్పితంగా వజ్రాసనం వేసుకుని కాసేపు ధ్యానముద్రలోకి వెళ్లి పరిసరాల్ని మర్చిపోయాను. ఎవరో తట్టి లేపితే అక్కణ్నుంచి మెట్లెక్కి లోపలికి వెళ్లాను. మిరుమిట్లు గొలిపే బంగారుపూతతో చేసిన.. లక్షకు పైగా ఉన్న బుద్ధుడి మినియేచర్ విగ్రహాలను చూసేసరికి మతిపోయింది. అక్కణ్నుంచి దగ్గర్లోనే జరుగుతున్న థింపూ శెచు పండుగ సంబురాన్ని చూడటానికి వెళ్లాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లో మూడురోజుల పాటు జరిగే అతిపెద్ద ఉత్సవం అది. మేం వెళ్లిన తేదీల్లో ఆ వేడుక రావడం.. నిజంగా మా అదృష్టమే! బౌద్ధ సన్యాసుల ప్రార్థనలు, నృత్య ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ. పసిపిల్లల నుంచి పండుముసలి వరకు.. వేలాదిమంది రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో, పుష్పాలంకరణలతో ఆడుతూ పాడుతూ ఉంటే.. పూలసింగిడి నేల మీదికి దిగి నాట్యం చేస్తున్నట్టుగా అనిపించింది. ఇంతలో సన్నని తుంపర్లతో కూడిన జల్లు మొదలయింది. అన్ని వేలమంది ఉన్నా కూడా ఎక్కడా గోల, తోపులాట లేకుండా క్రమశిక్షణతో ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.

**'సింప్లీ' సూపర్బ్...** అక్కణ్నుంచి సింప్లీ భూటాన్ మ్యూజియం చేరుకున్నాం. లోపల చుట్టూ గుడిసెలాంటి దాంట్లో మమ్మల్ని కూర్చోబెట్టి చిన్నకప్పుల్లో సంప్రదాయ వైన్ సర్వ్ చేశారు. మ్యూజియంలో ఒక్కో అర దాటుతుంటే.. అక్కడి గ్రామీణ జీవన విధానం, వంటగది సామాన్లు, ఆహారపు అలవాట్ల గురించి వివరించాడు నోర్బూ. తర్వాత మాకు అల్పాహారం వడ్డించి, సంప్రదాయ నృత్యాన్ని ఏర్పాటుచేశారు. కాసేపయ్యాక మేం కూడా వారితో జతకలిసి చిందులు వేశాం. మా తర్వాతి డెస్టినేషన్.. పునాఖా. రెండుగంటల ప్రయాణం. "పదినిమిషాలు నడవగలిగిన వాళ్లు రండి, సస్పెన్షన్ బ్రిడ్జ చూడొచ్చు" అని చెప్పాడు నోర్బు. ఓ కిలోమీటర్ నడిచి రంగు రంగుల జెండాలు కట్టిన సన్నటి పొడవైన సస్పెన్షన్ బ్రిడ్జ్ దగ్గరికి చేరుకున్నాం. ఉక్కు, చెక్క పలకలతో నిర్మితమైన ఆ వంతెన ఎక్కగానే ఒకలాంటి స్ప్రింగ్ మూమెంట్‌తో భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ వంతెన కిందుగా పారే నది పేరు.. పోచు. దీన్ని తండ్రి నది అనీ, మరొకచోట పారే మోచు (భూటాన్‌లోని అతి పెద్ద నది)ని 'తల్లి నది' అని అంటారట. ఈ పోచు-మోచుల సంగమ నది.. 'పునా సంగ్ చూ' కూడా చూశాం. అక్కడ బస్సెక్కగానే "ఇప్పుడు మిమ్మల్ని ఒక అద్భుతమైన చోటికి తీసుకెళ్తున్నాం. అక్కణ్నుంచి మీకు కదలాలని కూడా అనిపించదు" అని ఊరించసాగాడు నోర్బూ. అదేంటా అన్న ఎక్జయిట్మెంట్‌లో ఉండగానే బస్సు ఆగింది. పోలోమంటూ దిగి తలోదిక్కూ పోయాం. 'డోచులా' అనే పర్వత మార్గంలో మంచు ఆవరించిన నూట ఎనిమిది 'స్మారక స్థూపాల' వరుస ఎంతో మనోహరంగా కనిపించింది. వాటి మీదున్న రంగురంగుల కళాత్మక నిర్మాణాల నుంచి కన్ను తిప్పుకోవడం అసాధ్యం. ఇది థింపూ-పునాఖా రహదారిపై ఉంది. ఇక్కడే బొటానికల్ పార్క్, లఖాంగ్ అనే మోనాస్ట్రీ కూడా చూశాం.

**అదిగదిగో.. హిమాలయం...** అక్కణ్నుంచి వెనుదిరిగి, ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నా మనసు, కళ్లూ పారాచూట్‌లాగా విచ్చు కున్నాయి. ఆకుపచ్చ, నీలి, తెలుపు రంగుల్లో తైలవర్ణ చిత్రరాజంలా కనిపించాయి హిమాలయాలు. చిన్నప్పటి నుంచి వాటి గురించి గొప్పగా చదివీ చదివీ, వినీవినీ ఎప్పుడెప్పుడు చూస్తానా!? అని ఉవ్విళ్లూరిన 'ది గ్రేట్ హిమాలయాస్' ఒక్కసారిగా కళ్లెదుట కనిపించేసరికి నా గుండె లయ తప్పింది. ఎదురుగా ఉన్న మెట్లమీద కూర్చుని వాటి అందాలను చూస్తూ ఎంతసేపు గడిపానో? పాలనురుగు, లేత, ముదురు నీలి రంగుల టైఅండ్‌డై చీరలా, జలతారు పరదాల్లాగా పరుచుకుని గాలికి రెపరెపలాడుతున్నట్టు కనిపించే ఆ హిమవన్నగాన్ని ఏకాంతంగా చూస్తుంటే ఏదో తెలియని అవ్యక్తాను భూతి, దగ్గరితనం, ఇంకేదో గుబులు. ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేం. ఆ భారమైన క్షణాలను వదిలి రావడం అంత తేలికేం కాదు. తరువాతి రోజు 'పారో' సిటీకి బయల్దేరాం. దారిలో రోడ్డుకు ఇరువైపులా అమ్ముతున్న కూరగాయలను ఆసక్తిగా చూస్తూ, మక్క కంకులను కొనుక్కుని తింటూ పునాఖా జాంగ్ దగ్గర కాసేపు ఆగి, భూటానీయుల సంప్రదాయ దుస్తులను అద్దెకు తీసుకుని.. వేసుకుని.. ఫొటోలు దిగాం. దగ్గర్లో ఉన్న రెండు 'బౌద్ధ మొనాస్ట్రీ'లను దర్శించుకున్నాం. మా చివరి పాయింట్ 'టైగర్స్ నెస్ట్'. పారో వ్యాలీకి ఎదురుగా ఉన్న క్లిఫ్ సైడ్‌లోని మఠం. ఇదే బౌద్ధుల పరమ పవిత్ర దేవాలయం. వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు. లోపల 'బౌద్ధ దేవత' కొలువై ఉంటుంది. ఈ దేవతే భూటాన్‌కు బౌద్ధాన్ని పరిచయం చేసిందని అంటారు. ఆరో రోజు ఓ ఇంట్లో భూటాన్ సంప్రదాయ వంటకాలను రుచి చూశాం. ఇంట్లోకి వెళ్లగానే ఒక అందమైన స్త్రీ చిరునవ్వుతో వెల్‌కమ్ డ్రింక్ ఇచ్చింది. భూటాన్‌లో మొదటిసారి ఆరోగ్యకరమైన వెజ్, నాన్ వెజ్ వంటకాలతో కూడిన 'స్థానిక భోజనం' చేశాం. చివరిగా పెరట్లో కాసిన ఆపిల్‌కాయల ముక్కలు తిని, స్వచ్ఛమైన గాలిని హృదయం నిండుగా పీల్చుకుని.. ఆమెకు కృతజ్ఞతలు చెప్పుకొని బయటికి వచ్చాం. అప్పుడు చెప్పాడు నోర్బు మాకు.. ఆమె అతని భార్య అని, అది అతని ఇల్లే అని. "ముందు ఎందుకు చెప్పలేదు!?" అంటే.. "మీరు భోజనం ఎలా ఉందో చెప్పాక చెబుదామనుకున్నా!" అని చెణికాడు. "భూటాన్ అందమైన దేశం, ఆనందకరమైన



దేశం అంటున్నారు కదా.. ఎప్పుడూ ఇలాగే ఉంటుందా!?" అన్న నా ప్రశ్నకు నోర్బు జవాబు.."ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా ఉన్నాం. ఈ మధ్యనే తలుపులు తెరిచి పర్యాటక దేశంగా మారాం. కానీ, ఈ మధ్య వెలుస్తున్న కొత్త కట్టడాలు, నిర్మాణాలు, పర్యాటకుల సందడి చూస్తుంటే.. మాకూ కొంత ఆదుర్దాగానే ఉంది. ఏం అభివృద్ధి జరుగుతుందో, ఎంత విధ్వంసం అవుతుందో!" అతని స్వరంలోని సన్నని విషాద జీర అర్థమై, ఏం మాట్లాడాలో తెలీక మౌనాన్ని ఆశ్రయించి.. అతనికి 'కద్రిన్ చేలా (వీడ్కోలు)' చెప్పి.. దివి నుంచి భువికి తిరుగు ప్రయాణం అయ్యాం.

**రాజువయ్యా....** ఇక్కడ అడుగడుగునా రాజు, అతని కుటుంబం ఫొటోలు కనిపిస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండటం వింతేం కాదు కానీ, ఇళ్లు, హొటళ్లు, దుకాణాల్లో ఎక్కడ చూసినా అవే ఫొటోలు. ఇంత స్వీయారాధన ఏంటా!? అనుకున్నాను. కానీ భూటాన్ ప్రజల హాపినెస్ ఇండెక్స్ చూశాక.. వారికి రాజు పట్ల ఉన్న ప్రేమ అర్థం అయింది. భూటాన్ రాణి 'జెత్సునా పెమా' ఒక విలక్షణమైన, దృఢమైన మహిళ. స్త్రీవాద ఉద్యమాలతోపాటు, శిశు సంరక్షణకు పాటుపడే అనేక అంతర్జాతీయ సంస్థలలో ఆమె క్రియాశీలకంగా పనిచేస్తున్నది.



మార్కెట్

## సోలార్‌పై సింగరేణి దూకుడు..




రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో భారీ జలాశయాలపై సుమారు 800 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. శనివారం ఇక్కడి సింగరేణి భవన్‌లో ఆయన విద్యుత్ విభాగంపై సంస్థ ఎలక్ట్రికల్-మెకానికల్ శాఖ డైరెక్టర్ డి సత్యనారాయణ రావుతోపాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. భారీ జలాశయాలపై సౌర ఫలకాల ఏర్పాటుతో విద్యుదుత్పత్తి పెంపునకు కృషి చేయాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో లోయర్ మానేరు డ్యాం నీటిపై 300 మెగావాట్లు, మల్లన్న సాగర్‌పై 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సీఎండీ ఆదేశించారు. అయితే లోయర్ మానేరు డ్యాంపై 300 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధంగా ఉందని అధికారులు చెప్తున్నారు. దీంతో మల్లన్న సాగర్ జలాశయంపైనా రెండు 250 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు డీపీఆర్‌ను వెంటనే రూపొందించాలని అధికారులకు సీఎండీ సూచించారు. మరోవైపు రాజస్థాన్‌లో సింగరేణి ఏర్పాటు చేయతలపెట్టిన 500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌పై కూడా అధికారులతో బలరాం సమీక్షించారు. మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించే 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను పూర్తిచేసి నిర్మాణం ప్రారంభించాలన్నారు. ఇంకోవైపు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలో పవన విద్యుదుత్పత్తి కేంద్రాలకు అనువైన ప్రాంతాలను సందర్శించాలని, దీనికి సంబంధించి ఒక నివేదికనూ రూపొందించాలని అధికారులను సంస్థ సీఎండీ బలరాం ఆదేశించారు.

## కొత్త శిఖరాలకు సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం జరిగిన స్పెషల్ ట్రేడింగ్‌లోనూ ఆల్ టైమ్ హై రికార్డులను సృష్టించాయి. ఉదయం, మధ్యాహ్నం వేర్వేరుగా చేపట్టిన రెండు సెషన్లలో సూచీలు చివరకు లాభాల్లోనే ముగిశాయి. కాగా, ప్రైమరీ (పీఆర్) సైట్‌లో వైఫల్యం లేదా పెను అంతరాయం ఏర్పడినప్పుడు దాన్ని ఎదుర్కొనే సంసిద్ధతను పరీక్షించడానికి అటు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో ఈ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్లను చేపట్టారు. వీటిలో భాగంగానే ప్రైమరీ సైట్ నుంచి డిజాస్టర్ రికవరీ (డీఆర్) సైట్‌కు స్పెషల్ లైవ్ ట్రేడింగ్‌ను మార్చి టెస్ట్ చేశారు.

**తొలి సెషన్‌లో...** తొలి సెషన్‌లో భాగంగా ప్రైమరీ (పీఆర్) సైట్‌లో ఉదయం 9:15 గంటలకు ప్రత్యేక ట్రేడింగ్ ఆరంభమైంది. 45 నిమిషాలపాటు సాగిన ఈ ట్రేడింగ్ 10 గంటలకు ముగిసింది. ఈ క్రమంలో బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 114.91 పాయింట్లు లేదా 0.16 శాతం ఎగిసి 73,860.26 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 73,982.12 స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 56.25 పాయింట్లు లేదా 0.25 శాతం ఎగబాకి 22,395 వద్ద స్థిరపడింది. ఇంట్రా-డేలో 22,420.25 స్థాయిని చేరింది. ఇదే నిఫ్టీకి ఇంట్రా-డే హై రికార్డు కావడం గమనార్హం.

**రెండో సెషన్‌లో....** రెండో సెషన్‌లో భాగంగా డిజాస్టర్ రికవరీ (డీఆర్) సైట్‌లో ఉదయం 11:30 గంటలకు ప్రత్యేక ట్రేడింగ్ మొదలైంది. గంటపాటు జరిగిన ఈ ట్రేడింగ్ మధ్యాహ్నం 12:30 గంటలకు అయిపోయింది. తొలి సెషన్‌లో ఎక్కడైతే సూచీలు ముగిశాయో అక్కడి నుంచే రెండో సెషన్‌లో ట్రేడింగ్ ఆరంభమైంది. అయితే మొదటి సెషన్‌తో పోల్చితే రెండో సెషన్‌లో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. ఈ క్రమంలోనే సూచీలు తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ మునుపెన్నడూ లేనివిధంగా సెన్సెక్స్ 73,806.15 పాయింట్ల ఆల్‌టైమ్ హై వద్ద ముగిసింది. ఇంట్రా-డేలోనూ 73,994.70 స్థాయికి చేరి రికార్డును సృష్టించింది. నిఫ్టీ కూడా 22,378.40 పాయింట్ల లైఫ్‌టైమ్ హై వద్ద స్థిరపడింది. దీంతో శుక్రవారం ముగింపుతో చూస్తే సెన్సెక్స్ 60.80 పాయింట్లు లేదా 0.08 శాతం, నిఫ్టీ 39.65 పాయింట్లు లేదా 0.18 శాతం పెరిగినట్లైంది. మరోవైపు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనల ఉల్లంఘనకుగాను ఫైనాన్షియల్ ఇంటిలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ) వేసిన 5.49 కోట్ల జరిమానాతో పేటీఎం షేర్లు శనివారం 2.50 శాతానికిపైగా నష్టపోయాయి.

**రూ.2 లక్షల కోట్లు జూమ్ ...** బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ తొలిసారి రూ.394.06 లక్షల కోట్లకు చేరింది. ఈ ఒక్కరోజే సుమారు రూ.2 లక్షల కోట్లు ఎగిసింది. టాటా స్టీల్, టాటా మోటర్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, విప్రో, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ తదితర సంస్థల షేర్లు ఆకర్షణీయ లాభాలను అందుకున్నాయి. రంగాలవారీగా మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్టీ, హెల్త్‌కేర్ ఇండెక్స్‌లు 1.44 శాతం నుంచి 0.75 శాతం వరకు పెరిగాయి. ఇక బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.70 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.67 శాతం పెరిగాయి.

## హీరో సరికొత్త స్కూటర్.. ధర ఎంతంటే?



ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్..తాజాగా దేశీయ మార్కెట్లోకి మరో స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. విదా వీ1 ప్లస్ పేరుతో విడుదల చేసిన ఎలక్ట్రిక్ స్కూటర్ ధరను రూ.1.15 లక్షలుగా నిర్ణయించింది. 6 కిలోవాట్ల ఎలక్ట్రిక్ మోటర్ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 100 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఫేమ్ 2 సబ్సిడీ, పోర్టబుల్ చార్జర్ కలుపుకొని సంస్థ ఈ ధరను నిర్ణయించింది. విదా వీ1 ప్రొ, వీ1 ప్లస్ మాడళ్ల కంటే ఇది రూ.30 వేలు తక్కువ ధరకు లభించనున్నది. కేవలం 3.4 సెకండ్లలో 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్నది. పూర్తిస్థాయి డిజిటల్ క్లస్టర్, ఎల్ఈడీ లైటింగ్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ వంటి ఫీచర్స్‌తో రూపొందించింది.

## ఏడాది చివర్లో శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ

ప్రముఖ దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ ఫోన్ ను ఈ ఏడాది చివర్లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఎక్స్ నోస్ 2400 ఎస్వోసీ లేదా క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 చిప్ సెట్ తో వస్తుందని భావిస్తున్నారు. 6.1-అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుందని తెలుస్తున్నది. 12 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ వేరియంట్ / 256 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా వస్తుందని చెబుతున్నారు. 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుందని భావిస్తున్నారు. గతేడాది అక్టోబర్ నెలలో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ 6.4 అంగుళాల డైనమిక్ ఫుల్ హెచ్డీం అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంది. ఎక్స్ నోస్ 2200 చిప్ సెట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ గా అందుబాటులో ఉంది. 50-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 12-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 8-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 10-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంది. 25 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో అందుబాటులో ఉంది.



## పోలియో నిర్మూలన ఉద్యమానికి సహకరించండి

**-డా.పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్యే, సిర్పూర్**



**సిర్పూర్, మార్చి 03(నినాదం న్యూస్):**
పోలియో నిర్మూలన ఉద్యమానికి అందరూ సహకరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వా హరీష్ బాబు అన్నారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ఏరియాలో గల లో పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో నిర్మూలన ఉద్యమం తుది దశకు చేరుకున్నదని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ వారి తల్లదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.సీతారాం, సీహెచ్ఓ ఐజాక్, వాసుదేవ్, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, అనీసుద్దిన్, సీవో సదాలక్ష్మి, చంద్రయ్య, సుమీత్ గుప్తా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి డివిజన్‌లో ప్రతిష్టాత్మకంగా నేషనల్ ఇమ్మ్యునైజేషన్ డే



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డివిజన్ లో డి ఎం అండ్ హెచ్ ఓ సుబ్బారాయుడు ఆదేశానుసారం పల్స్ పోలియో ఇమినైజేషన్ డే కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు.బెల్లంపల్లి డివిజన్ పరిధిలో 7మండలాలలో సున్నా నుండి 5సంవత్సరాల నిండిన 17765 మంది చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడానికి 147సెంటర్ లు ఏర్పాటు చేశారు.జిల్లాలోని బస్టాండ్ లు,రైల్వే స్టేషన్‌లు, ప్రభుత్వ ఆసుపత్రి వంటి ప్రాంతాలలో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మెడికల్ ఆఫీసర్ లు,సూపర్వైజర్ లు,ఎఎన్ఎం లు,ఆశాలు,అంగన్వాడీలు వివిధ సెంటర్ ల వద్ద విధులు నిర్వహిస్తున్నారు.4,5 తేదీలలో మెడికల్ టీం నేరుగా ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేస్తారు.రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ పృథ్వీరాజ్,రాష్ట్ర ఇమ్మనైజేషన్ కన్సల్టెంట్ డేవిడ్ దామర,కమ్యూనిటీ హెల్త్ అధికారి రాంమూర్తి లు ఆదివారం జిల్లాలోని పలు పల్స్ పోలియో కేంద్రాలను,అర్బన్ హెల్ప్ సెంటర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతు 5సంవత్సరాల లోపు చిన్నారులు పోలియో బారిన పడకుండా పిల్లలకు బూస్టర్ డోస్ వేయించాలన్నారు.నిర్లక్ష్యం చేసినట్లయితే పిల్లల్లో ఎదుగుదల,అంగవైకల్యం జీవితకాలం ఉంటుందని,ఒకసారి పోలియో బారిన పడితే వారు జీవితాంతం అంగవైకల్యంతో ఇబ్బందులు పడతారని అన్నారు.పల్స్ పోలియో చుక్కలను సంజీవినిగా భావించి తల్లితండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

## పోలియో రహిత సమాజానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**
నేటి సమాజంలో పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృత నిశ్చయంతో పనిచేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చెన్నూరు ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేసారు.అనంతరం ఆయన మాట్లాడుతు 5సంవత్సరాలు లోపు చిన్నారులు పోలియో బారిన పడకుండా పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు దిశగా పని చేయాలని ఆయన అన్నారు.గతంలో ప్రపంచ వ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలందరు భయపడేవారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మందమర్రి శాంతినగర్ ఏరియాలో గృహజ్యోతి పతాకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,పలువురు అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత**

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**



5సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్క తల్లిదండ్రుల బాధ్యత అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా,సి హెచ్ సి సెంటర్,11వార్డు రైల్వే స్టేషన్ లలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమే పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఇంటి వద్ద ఉన్న చిన్నారులతో పాటు ప్రయాణాలలో ఉన్న చిన్నారులకు సైతం పల్స్ పోలియో చుక్కలు అదే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పుట్టిన పిల్లల దగ్గర నుండి 5సంవత్సరాలలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.అదేవిధంగా 29వ వార్డు లో కౌన్సిలర్ అనితా యాదవ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కొమ్ముల సురేష్,బండి ప్రభాకర్,రాము నాయక్,మాజీ కౌన్సిలర్ లు రొడ్డ శారద,రాజు లాల్ యాదవ్,వైద్యాధికారులు సుచరిత,సౌజన్య,కమ్యూనిటీ హెల్త్ అధికారి రవీందర్,డిపిఎంయు లు రమేష్,మధు,పలువురు ఆశాలు,ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు
- భూపతి పూర్ గ్రామంలో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, మార్చి 03 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనీ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ధీమా వ్యక్తం చేశారు.ఈ మేరకు సుల్తానా బాద్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నూతన అంతర్గత సీ. సీ రోడ్డు మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పథకం10 లక్షల రూపాయలని ధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామ ముగా తీర్చిదిద్దడమే లక్ష్యమని,అందులో భా గంగానే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని అన్నా రు.ఈ కార్యక్రమంలో





జడ్పీటీసీ మినిపాల స్వ రూప ప్రకాష్ రావు,చిలుక సతీష్,దన్నయక్ దా మోదర్ రావు,వెంకట రమణ రావు,గ్రామతాజా మాజీ ప్రజా ప్రతినిదులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకు లు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాపయ్యకు నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**
స్వాతంత్ర సమరయోధుదు,బెల్లంపల్లి పట్టణ పద్మశాలి సంఘం,బెల్లంపల్లి వర్తక వ్యాపార సంఘం,ఆదిలాబాద్ చేనేత సంఘం మొట్టమొదటి అధ్యక్షులు దిడ్డి పాపయ్య అనారోగ్యంతో బాధపడుతు శనివారం రాత్రి ఆయన ఇంటి వద్ద మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆయన నివాసానికి వెళ్లి బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్ప మనోహర్ పాపయ్య భౌతికాయానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులు అర్పించి,అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన పోరాట పాత్ర ఎంతో కీలకమని,అదేవిధంగా పద్మశాలిల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి తాము ఎన్నటికీ మరువలేనిదని అన్నారు.కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్



బత్తుల సుదర్శన్,మాజి కౌన్సిలర్ చిట్యాల మధు,నాయకులు కుంభాల రాజేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పీడియస్ బియ్యం పట్టివేత..



**పెద్దపల్లి, మార్చి 03 (నినాదం న్యూస్):**
పిడిఎస్ బియ్యం వ్యాపారం కొందరు అక్రమార్కులకు వరంగా మారుతుంది. పెద్దపల్లి పట్టణం దాని చుట్టుపక్కల గ్రామాల నుండి బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి ఎక్కువ ధరకు అమ్ముతున్న వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. పట్టణంలోని తెనుగు వాడ లోని ఒక ఇంట్లో పిడియస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్సు సిబ్బంది మహేందర్, చంద్రశేఖర్, సునీల్ లు కలిసి తనిఖీలు నిర్వహించగా 37 బ్యాగ్ లలో నింపి ఉన్న పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఈ బియ్యం తెలుగు వాడకే చెందిన నూనె వెంకటేష్ కి చెందినవి గా గుర్తించి సుమారు 18 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కొరకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో బియ్యాన్ని అప్పగించారు. ఈ తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ సిబ్బందితోపాటు పిసీలు కాల్వ సతీష్ తదితరులు ఉన్నారు.

## నేరాలు నియంత్రణ కొరకే సిసి కెమెరాలు ఏర్పాటు

**మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి..**

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**
సమాజంలో నేరాల నియంత్రణ,కేసులు ఛేదనలో సిసి కెమెరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అన్నారు.ఆదివారం మందమర్రి పట్టణంలోని మేకల మండి ప్రాంతంలో రాజన్నల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6సిసి కెమెరాలను సిఐ ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఒక సిసి కెమెరా 100మంది పోలీస్ సిబ్బందితో సమానమని ఆయన అన్నారు.సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించ వచ్చున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల,కాలనిల ప్రజలు,ప్రజాప్రతినిధులు సిసి కెమెరాలు ఏర్పాటు కొరకు ముందుకు రావాలని కోరారు.గ్రామాల్లో విధిగా స్వీయ రక్షణ కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.పరిశోధన,నేరాల నియంత్రణలో సిసి కెమెరాల ప్రాధాన్యత పెరిగిందని,దొంగలు,దోషులను పట్టుకోవడంలో పోలీసు శాఖకు మార్గం సుగమం అవుతున్నదని ఆయన అన్నారు.ప్రస్తుతం పల్లెల్లోను సిసి కెమెరాల వాడకం పెడుతున్నాయని,గతంలో దొంగతనాల పరిశోధన కొంత ఇబ్బందికరంగా ఉండేదని,ఇప్పుడు సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో చోరీలు తగ్గుముఖం పద్దాయని ఆయన అన్నారు.సిసి ఫుటేజీల ద్వారా



దోషులను గుర్తించి,గంటల వ్యవధిలోనే పట్టుకోగలుగుతున్నామని, రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,ప్రజలు తమ వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని కోరారు.నేర నియంత్రణ,రక్షణ కల్పించేందుకు తమకు ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, స్థానికులు జక్కుల శంకర్,మొగిలి,కనకయ్య,జక్కుల సమ్మయ్య తదితరూ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పెల్లిలో పల్స్ పోలియో కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా ఎంపీపీ దుర్గం విజయ**



**గోదావరిఖని మార్చి 03 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి లో ఎంపీపీ దుర్గం విజయ ఆధ్వర్యంలో (పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది) అంతర్గాం మండల పరిధిలో పిల్లలు అందరూ తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేసుకోవాలని మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పుడు పోలియో చుక్కలు వేసుకోకపోతే ముందు ముందు పిల్లలు పెద్దయ్యాక ప్రాబ్లమ్స్ ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకే తప్పనిసరిగా చిన్నపిల్లలందరూ పల్స్ పోలియే చుక్కలు వేసుకోవాలని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎంలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో వేసిన కంచెలను తొలిగించిన రెవెన్యూ సిబ్బంది

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 3 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ రడగంబాల బస్తీలో శనివారం రాత్రి ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.సుమారు ఆరున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రోత్సాహంతో కబ్జాకు గురవుతున్నట్లు సోషల్ మీడియాలో అడ్వకేట్ సంగీత పోస్ట్ చేయడంతో ఈ రసవత్తర చర్చ మొదలైంది.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడ్వకేట్ సంగీత ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మూకుమ్మడిగా సోషల్ మీడియాలో హెచ్చరించారు.ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులకు కౌంటర్ ఇస్తు అడ్వకేట్ సంగీత మాట్లాడారు.తమ తాత ముత్తాతల నుండి తరతరాలుగా వస్తున్న భూములు కబ్జాకు గురవుతున్నాయని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్థానిక రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.తమ భూమి ముందు ఉన్న 6ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది యదేచ్ఛగా కబ్జా చేస్తు,తమ భూమిని కూడా కబ్జా చేయడానికి వచ్చిన వారిని ఎన్నిసార్లు హెచ్చరించినా వారు తమకు రాజకీయ అందదండలు ఉన్నాయని అనడంతోనే ఎమ్మెల్యే వినోద్ పేరు ప్రస్తావన చేయడం జరిగిందని ఆమె అన్నారు.ఇన్ని




సంవత్సరాలుగా ఉన్న భూకబ్జా సమస్యను ఎమ్మెల్యే చొరవతో ఆ భూమిలో వేసిన ఫెన్సింగ్ పోల్స్,ఖనీలను తొలిగించేసి ప్రభుత్వ భూములను అధీనంలోకి తీసుకున్న రెవెన్యూ,మున్సిపల్ అధికారుల పనితనం హర్షనీయమని ఆమె అన్నారు.ప్రభుత్వ భూమిని కబ్జా చెస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది ఆమె లేదన్నారు.ప్రభుత్వ భూములను రక్షించడానికి తాము కూడా న్యాయపరంగా పోరాడతామని ఆమె తెలిపారు.

## పోలియో చుక్కలు వేయించండి సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడండి

**-మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



**సుల్తానాబాద్, మార్చి 03 (నినాదం న్యూస్):**
పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి సం పూర్ణ ఆరోగ్యానికి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పిల్లల తల్లి దండ్రులకు సూచించారు.ఈ మేరకు పల్స్ పోలి యో కార్యక్రమాన్ని ఆదివారం మున్సిపల్ కార్యా లయం లో ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్న పిల్లలకు చుక్కల మందు వేశా రు. పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు తోడ్పడతాయని, పి ల్లలకు పోలియో చుక్కలు వేయించి,పోలియో రహిత సమాజాన్నినిర్మిద్దామన్నారు.ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్ర మంలో 5 సంవత్సరాలలోపుపిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని,ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వయసు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించి పిల్లలను పోలియో నుండి కాపాడు కోవాలని పిలుపుని చ్చారు. ఇంతకు ముందు వేయించినా వాటితో సం బంధం లేకుండా ఆదివారం తప్పక వేయించలని గాజుల లక్ష్మి రాజ మల్లు అన్నారు.పోలి యో చుక్కలు,మీ బిడ్డను అంగవైకల్యం నుండి కాపాడతాయని,మీరు రైల్లో బస్సులో గాని ప్ర యాణిస్తున్నా,మీరు ఎక్కడి వారైనా,వలస వ చ్చిన వారైనా మీ వార్డులకు మీ ప్రాంతానికి అం దుబాటులో ఉన్న పోలియోకేంద్రానికి వెళ్లి పోలియో చుక్కలు తప్పక వేయించాలని సూచించారు.

## పోలియో డ్రాప్స్ వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామపంచాయతీలో నిర్వహించిన పోలియె చుక్కల పంపిణి కార్యక్రమానికి వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మట్టలక్ష్మీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియె చుక్కలు వేయించాలని అన్నారు.పిల్లలకి భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం కలుగకుండా ఉండాలంటే, ప్రతీ తల్లితండ్రి భాధ్యతతో వారి నిండు జీవితానికి రెండు పోలియె చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకి బాటలు వేయాలన్నారు.అలాగే 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియె చుక్కలు వేసి పోలియె రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని వైస్ ఎంపీపీ అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్,ఎన్ఏ, ఆశ వర్కర్లు,తదితరులు పాల్గోన్నారు.



## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ కొండా శంకర్

**మంథని మార్చి 3 (నినాదం న్యూస్):**
పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మంథని ఎంపీపీ కొండా శంకర్ ప్రారంభించారు. ఆదివారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని గద్దలపల్లి ప్రాథమిక వైద్యశాల, మంథని బస్టాండ్ ప్రాంగణం లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 తేదీ వరకు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ప్రతి గ్రామంలో పోలియో చుక్కలు వేయించేలా పిల్లల తల్లిదండ్రులకు తెలియచేసేలా ఆశా వర్కర్లు కృషి చేయాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ నాయకులు కేకే రెడ్డి, మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్, డాక్టర్ సృజన్, సిహెచ్ఓ మేరీ సంపూర్ణ , హెచ్ఈఓ శ్రీనివాస్ , ఫార్మసీ విజయేందర్, ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, వైద్యులు, పిల్లలు,తల్లిదండ్రులు ప్రజలు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.

# పోలియో రహిత సమ సమాజమే మన లక్ష్యం...

## - 0-5సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి : ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 03 నినాదం న్యూస్** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమ సమాజమే ఏర్పాటే మన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశం అని, ఇప్పటికీ కొన్ని దేశాలలో పిల్లలు పోలియో బారిన పడుతున్నారని తెలిపారు. పోలియో రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి సంవత్సరం పోలియో చుక్కలు వేయించి పిల్లలు పోలియో బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనివార్య కారణాలవల్ల ఈ రోజు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు మార్చి 4, 5వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. వైద్యశాఖ అధికారులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచారని జిల్లాలో మొత్తం ఐదేళ్ల లోపు పిల్లలు 34,728 మంది ఉన్నారని, 14 పి హెచ్ సి లలో 296 ( పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు) ఏర్పాటు చేశామన్నారు. 14 మొబైల్ టీమ్స్, 14 ట్రాన్సిస్ట్ పాయింట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, అన్వేషిని, ఉమాదేవి మాస్ మీడియా ఆఫీసర్ శ్రీదేవి, సిహెచ్ఓ డా రాజయ్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతి పథకం, ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 03 (నినాదం న్యూస్):** గృహజ్యోతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని, 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జీరో విద్యుత్ బిల్లులు అందించి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపును అమలు చేస్తున్న ప్రభుత్వం. ఇప్పుడు మరో రెండు పథకాల అమలు చేశామని, త్వరలో ప్రాధాన్యత క్రమంలో మిగిలిన అన్ని హామీలను అమలు చేసి తీరుతావని అన్నారు.





**ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మరియు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన డిప్యూటీ మేయర్ దంపతులు**

**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :**కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగ, ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని మరియు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు మోతె శోభన్ రెడ్డి.

# ప్రతిసారీ రెండు చుక్కలు

## పోలియో చుక్కలు పై నిరంతరంగా విజయం...

### గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** తార్నాక డివిజన్ లాలాపేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ చిన్నపిల్లలకు టీకాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భారతదేశం పోలియోరహిత దేశం, కానీ కొన్ని దేశాల్లో పోలి యో ఇప్పటికీ ఉంది మరియు మళ్లీ తిరిగి రావచ్చు, మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు, పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి, పోలియో పై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండి, సమీపం లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రా ల్లోని, ప్రభుత్వ హాస్పిటల్ లో ఇస్తారు, తమ పిల్లలను వ్యాధుల నుంచి కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ ఆఫీసర్ సౌశీల్యా, తదితర వైద్య అధికారులు నాయకులు ప్రవీణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రం కొమురవెల్లి క్షేత్రం



**చేర్యాల:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. 7వ వారానికి కరీంనగర్, వరంగల్ తదితర పూర్వపు జిల్లాల నుంచి సుమారు 25వేల మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ట్రాక్టర్లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సుల్లో భక్తులు భారీగా తరలిరావడంతో క్షేత్రంలోని పార్కింగ్ స్థలాలు నిండిపోయాయి. మల్లన్న దర్శనంతో భక్తులు పులకరించిపోయారు. శనివారం రాత్రి నుంచే మొదలైన భక్తుల రాక ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానాలు అచరించి క్యూలైన్ల ద్వారా స్వామి వారి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఒక్క చుక్కతో వైకల్యం దూరం: ఎమ్మెల్యే బత్తుల



**మిర్యాలగూడ మార్చి 3 (నినాదం న్యూస్):** ఒక్క పోలియో చుక్కతో వైకల్యంపూర్తిగా దూరమ వుతుందనీ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పోలియో ఆదివారాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం,పలు ప్రాంతాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ 0–5, సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి వైకల్యం లేకుండా చూడాలని తల్లిదండ్రులు, వైద్య సిబ్బందిని కోరారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. పోలియో చుక్కలు వేయించండి అంగవైకల్యం రాకుండా రక్షించండి: చైర్మన్ భార్గవ్ మిర్యాల పట్టణంలోని 48 వార్డులలో 0–5 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ తీరునగర్ భార్గవ్ కోరారు. ఆదివారం పట్టణంలోని 45 వ వార్డు ముత్యాలమ్మ గుడి వద్ద పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు వేసి అంగవైకల్యం రాకుండా రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కేసా. రవి, బంగారిగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సుచరిత, తోపాటు కొంక శ్రీనివాస్, కొంక వెంకన్న, లింగంపల్లి మట్టయ్య ఆశా వర్కర్ నాగలక్ష్మి కోల మహేష్ తదితరులు పాల్గొన్నారు. పోలియో కేంద్రాన్ని తనిఖీ చేసిన డబ్లు.హెచ్. ఓ. అబ్జర్వర్ మిర్యాలగూడ పట్టణంలోని పీహెచ్ సి, ప్రకాష్ నగర్ పరిధిలో రవీందర్ నగర్ పల్స్ పోలియో కేంద్రాన్ని ఆదివారం డబ్లు.హెచ్.ఓ. అబ్జర్వర్ బ్రేక్లీన్ డాక్టర్ నిపుల్ తనిఖీ చేశారు. చిన్నారుల సంఖ్య, పోలియో చుక్కలు చిన్నారులకు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ప్రభాకర్, హెచ్ ఏ లు నాగమణి మంజులత తదితరులు పాల్గొన్నారు.

**5 సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలిలి : నర్సిరెడ్డి**

ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. ఈదులగూడెం ప్రాథమిక పాఠశా లలో ఆదివారం పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొందు పార్వతి, ఎం. లలితమ్మ, నవ్య లక్ష్మి పాల్గొన్నారు.



# అందమైన జంట

బాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్ గా రణబీర్ కపూర్, ఆలియా భట్‌ల జోడీ నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇద్దరూ బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ స్టార్స్. ఇద్దరికి కూడా ఇంకా ఎంతో సినీ ఫ్యూచర్ ఉంది. ఇద్దరికి కూడా సపరేట్ గా ఫ్యాన్ ఫాలోయింగ్ దేశ వ్యాప్తంగా ఉంది. అలాంటి ఆలియా భట్ మరియు రణబీర్ కపూర్‌లు ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తే ఏమైనా ఉందా... అభిమానులతో పాటు అంతా కూడా పిచ్చెక్కి పోవడం ఖాయం. వీరిద్దరు కలిసి నటిస్తేనే సినీ ప్రేక్షకులు ఆహా ... ఓహో అంటూ ఉంటారు. అలాంటిది ఇలా సరదాగా పర్సనల్ పిక్స్ షేర్ చేస్తే ఫ్యాన్స్ కి పండుగే. ఇటీవల ఒక ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా రణబీర్ కపూర్ మరియు ఆలియా భట్ లు ఫోటోలకు ఫోజ్ ఇచ్చారు. ఈ ఫోటోలు షేర్ చేసిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల లైక్స్ మరియు షేర్స్ దక్కించుకున్నాయి అంటే ఏ స్థాయిలో ఈ ఫోటోలు నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆ మధ్య ఆలియా మరియు రణబీర్ కపూర్ ల మధ్య విభేదాలు అంటూ కొన్ని సోషల్ మీడియా పుకార్లు షికార్లు చేశాయి. వాటికి ఈ ఫోటోతో ఫుల్ క్లారిటీ వచ్చి ఉంటుంది. ఇకపై అలాంటి పుకార్లు రాకుండా కూడా ఈ ఫోటో గట్టి సమాధానం గా నిలుస్తుంది. ఇక వీరి సినిమాల విషయానికి వస్తే కెరీర్ లోనే అత్యంత బిజీగా ప్రస్తుతం వీరు సినిమాలు చేస్తున్నారు.

# వాట్ నెక్స్ట్ మృణాల్..?

బాలీవుడ్ సీరియల్స్ నుంచి సినిమాలకు ప్రమోట్ అయిన మృణాల్ ఠాకూర్ హను రాఘవపుడి దర్శకత్వంలో తెరకెక్కిన సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. సీతారామం ముందు వరకు మృణాల్ ఠాకూర్ కెరీర్ ఒకలా ఉంటే ఆఫ్టర్ సీతారామం అమ్మడి కెరీర్ మరోలా మారిపోయింది. ఒక సినిమా హిట్ హీరోయిన్ కెరీర్ ని ఏ రేంజ్ కు తీసుకెళ్తుంది అన్నది మృణాల్ ని చూస్తే అర్థమవుతుంది. హిందీలో తనకు ప్రేమ కథలు రావట్లేదని బాధపడుతున్న అమ్మడికి తెలుగులో కథా బలం ఉన్న పాత్రలే ఇస్తూ ఆమెను ఎంకరేజ్ చేస్తున్నారు. గాన కోకిల 'పద్మభూషణ్' తిరస్కరించడం వెనక? బాలీవుడ్ లో రాని అవకాశాలు తెలుగులో వస్తుండటంతో డబుల్ ఇంపాక్ట్ తో చేస్తుంది మృణాల్ ఠాకూర్. సీతారామం తర్వాత హాయ్ నాన్న హిట్ అమ్మడి క్రేజ్ ని మరింత పెంచింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ సినిమా చేస్తున్న మృణాల్ ఆ సినిమాతో కూడా సూపర్ హిట్ పక్కా అనేస్తుంది. విజయ్ దేవరకొండకు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ కి సినిమా జస్ట్ ఓకే అనిపించినా సూపర్ హిట్ రిజల్ట్ వచ్చేస్తుంది. ఫ్యామిలీ స్టార్ కి మృణాల్ హిట్ సెంటిమెంట్ కూడా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. అయితే సీతా రామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ మూడు సినిమాలతోనే తెలుగులో సరికొత్త సంచలనంగా మారిన ఆ తర్వాత సినిమాల విషయంలో దూకుడు చూపించట్లేదు. అవకాశాలైతే వస్తున్నా కూడా తనకు నచ్చిన పాత్రలనే చేస్తూ వస్తుంది మృణాల్. బాలీవుడ్ లో ఎలాగు తనకు హాలిలిట్ ఇమేజ్ వచ్చేలా చేశారు. సౌత్ లో ముఖ్యంగా తెలుగులో తనకు వస్తున్న ఈ అవకాశాలతో నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తుంది మృణాల్. అందుకే ఇక్కడ గ్లామర్ రోల్స్ వచ్చినా ఎలాంటి మొహమాటం లేకుండా నో చెప్పేస్తుంది. ఫ్యామిలీ స్టార్ తర్వాత ఇప్పటివరకు మృణాల్ నెక్స్ట్ సినిమా అప్డేట్ బయటకు రాలేదు. కథల విషయంలో తను స్ట్రిక్ట్ గా ఉంటుంది కాబట్టే మృణాల్ కి నెక్స్ట్ ఆఫర్ రాలేదని అంటున్నారు. అయితే ఫాం లో ఉన్నప్పుడు ఓకే కానీ కెరీర్ గ్రాఫ్ పడిపోతుంది అనుకుంటే మాత్రం ఎలాంటి హీరోయిన్ అయినా సరే పట్టు విడవక తప్పదు. మరి తెలుగులో మృణాల్ నెక్స్ట్ సినిమాల విషయంలో



తన గ్లామర్ సైడ్ ఓపెన్ చేస్తుందా లేదా బలమైన పాత్రలే కావాలని వెయిట్ చేస్తుందా అన్నది చూడాలి.

# ఒకే వేదికపై జాన్వీ - ఖుషీ డ్యాన్స్...

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన చెల్లి ఖుషీ కపూర్‌తో కలిసి ఫేమస్ పాటకు డ్యాన్స్ చేశారు. వీళ్లిద్దరితో పాటు అనన్య పాండే, సారా అలీఖాన్ కూడా కలవడంతో ఈ నలుగురి ప్రదర్శనకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. జామ్‌నగర్ వేదికగా భారత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్, ఎన్‌కోర్ హెల్త్‌కేర్ సీఈఓ వీరేన్ మర్చంట్ కుమార్తె రాధిక ప్రీ వెడ్డింగ్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో స్టార్స్ అందరూ డ్యాన్స్‌లు చేస్తూ అతిథిల్లో జోష్ నింపుతున్నారు. ఇందులో భాగంగానే బాలీవుడ్ హీరోయిన్స్ జాన్వీ, ఖుషీ, సారా అలీఖాన్, అనన్య పాండేలు డ్యాన్స్ చేశారు. హిందీ చిత్రం 'కభీ ఖుషీ కభీ గమ్'లోని 'బోలె చూడియాన్ బోలే కంగనా' పాటకు ఈ నలుగురు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా కలిసి కలర్‌ఫుల్ ప్రదర్శన ఇచ్చారు. ఇది చూసిన వారంతా జాన్వీ గ్రేస్‌ఫుల్‌గా చేసిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ వేడుకల్లో ఇదే బెస్ట్ డ్యాన్స్ అంటున్నారు. అలాగే, బాలీవుడ్ హీరోలతో కలిసి రామ్ చరణ్ 'నాటునాటు' స్టెప్ వేశారు. మొదట షారుక్, సల్మాన్, ఆమిర్‌లు ఈ పాటకు డ్యాన్స్ చేశారు. ఆ తర్వాత రామ్ చరణ్‌ను షారుక్ స్టేజ్ మీదకు రావాలంటూ ఆహ్వానించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఈవెంట్ సందర్భంగా సినీ తారలతో జామ్‌నగర్ కళకళలాడుతోంది. సినీ, క్రీడారంగాలకు చెందిన ప్రముఖులు సందడి చేస్తున్నారు.



సినిమా నినాదం

# కవ్విస్తున్న శ్రీవల్లి జపాన్ క్లిక్స్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఇటీవల జపాన్‌కు వెళ్లిన విషయం తెల్సిందే. ధనుష్ సినిమా షూటింగ్ మధ్యలో ఆపేసి మరీ జపాన్‌లో జరుగుతున్న క్రంచీరోల్ అనిమే అవార్డ్స్ 2024లో పాల్గొనేందుకు గాను రష్మిక మందన్న వెళ్లింది. అక్కడ నుంచి రష్మిక తెగ సందడి చేస్తూ ఫోటో షూట్స్ ఇస్తోంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం రష్మిక మందన్న షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో రష్మిక జపనీస్ లుక్‌లో ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందమైన జపాన్ అందాలను ఆస్వాదిస్తున్నట్లు ఈ ఫోటోలు షేర్ చేసి రష్మిక పేర్కొంది. చేతిలో అరడజను సినిమాలు పెట్టుకుని రష్మిక ఇలా జపాన్ వెళ్లి చిల్ అవ్వడం ఏంటి అంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. అక్కడి అవార్డు వేడుక పూర్తి అయిన వెంటనే రష్మిక ఇండియా రానుంది. వచ్చిన వెంటనే ధనుష్ తో షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక రష్మిక మందన్న మరో వైపు పుష్ప 2 ఇంకా రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తోంది. అంతే కాకుండా హిందీ సినిమాలకు కూడా రష్మిక మందన్న తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రష్మిక మందన్న చాలా బిజీగా ఉంది. అయినా కూడా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741